

# నేటి యువత రాష్ట్ర దేశ భవిష్యత్తుకు వనరులు

ప్రజా ప్రభుత్వంలో మూడంచల్లో ఉద్యోగాల కల్పన

మెగా జాబ్ మేళాలో 2,325 మంది ఉద్యోగాలకు ఎంపిక

నియామక పత్రాలు అందజేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త



మంగళవారం 22, ఏప్రిల్ 2025 16 పేజీలు





# తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీనే.. శ్రీరామ రక్ష

సీతారామ ప్రాజెక్టును నిర్మించిన ఘనత కేసీఆర్‌ది

ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులున్నా మూడు పైసలు తేలే

ఉప ముఖ్యమంత్రి భట్టివి అప్పులపై అబద్ధపు వ్యాఖ్యలు

లేనిపోని హామీలతో అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలే

బీఆర్ఎస్ ద్రోహి డా.తెల్లం వెంకట్రావు

ఉప ఎన్నిక తథ్యం ... గెలుపు బీఆర్ఎస్ పార్టీదే

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

## కేసీఆర్‌కు, కార్యకర్తలకు మధ్య వారధిలా ఉంటా

భద్రాచలం, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామరక్షా అని జాగృతి అధ్యక్షురాలు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తనయ, ఎమ్మెల్యే కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ నెల 27న వరంగల్‌లో జరగబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను ఉద్దేశించి కార్యకర్తలను స్వయంగా కలిసి

2 లో..

# ఏసీబీకి పట్టుబడ్డ మణుగూరు సీఐ

సహకరించిన మరో న్యూస్‌ఛానల్ రిపోర్టర్‌పై కూడా కేసు నమోదు

9వ పేజీలో...



# తెలంగాణ నీటి కేటాయింపులపై.. ఆంధ్రా అభ్యంతరాలు

## సీతారామాలిఫ్ట్ డిపిఆర్ ఆమోదించవద్దని కండిషన్

గోదావరిపై శాస్త్రీయ అధ్యయనానికి డిమాండ్

నేటివరకూ ఈ ప్రాజెక్ట్‌కి నీటి కేటాయింపులే లేవట

మంత్రి ఉత్తమ్ చెప్పిందీ ఇదే

అందుకు విరుద్ధంగా ప్రత్యేక కార్యదర్శి లేఖలు

ఆలీ లేదు చూలూ లేదు రూ.కోట్లు ఖర్చయిపోతున్నాయి

మళ్ళీ వాయిదా పడ్డ సిడబ్ల్యుసి సమావేశం

ఇందిరాసాగర్ పైపులు ఎటు తరలిపోయాయి

అశ్వారావుపేట-ప్రభాతవార్త
ఆలీ లేదు చూలూ లేదు గానీ సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్-సీతమ్మసాగర్ బహుళార్థ సాధక మెగా ప్రాజెక్టులు.. ఇప్పటిదాకా రూ.9వేల కోట్ల పైచిలుకు ప్రజాధనాన్ని నిలువునా మింగేశాయి. ఈరోజు దాకా గోదావరి నదిలో అసలు నీటి కేటాయింపులే జరగలేదనే జీర్ణించుకోలేని కఠోర నిజాలు క్రమేపీ బలపడుతున్నాయి. ఇది చిన్నవిషయం కాదు. “పాడిగేదె కొనడానికి పైసా లేదుగానీ..పలుపు కోసం అప్పుడి గాడట వెనుకటికొకడు” అత్యంత ప్రతిష్ఠాత్మక నీటి పారుదల నిర్మాణాల నేపథ్యం కూడా అచ్చం ఇలాటి సామెతలానే ఉంది. ఇదిగో ఆగష్టు అదిగో ఆగష్టు

2వ పేజీలో...





గత ఏడాది ములుగు అటవీ ప్రాంతంలో వచ్చిన భూకంపంతో కుప్పకూలిన చెట్లు

# భద్రాద్రి జిల్లాలో.. భయాందోళన

## భూకంపం హెచ్చరికలతో కార్మిక ప్రాంతంలో అలజడి

గోదావరి పరివాహక ప్రాంతాల్లో తీవ్రత ఉన్నట్లు సమాచారం

ముందే హెచ్చరికలు జారీ చేసిన ఎర్త్ క్వేక్ రీసెర్చ్ అండ్ అనాలసిస్ సంస్థ

గత ఏడాది ములుగ జిల్లాలో... ఇప్పుడు సింగరేణి కోల్ బెల్టు ఏరియాలో..?

50-50 ఛాన్సెస్‌తో కొంత ఊరట...

బఫర్ జోన్‌లో భారీ భవంతులకు ప్రమాదమే.?

2వ పేజీలో...

కొత్తగూడెం, ప్రభాతవార్త:
సింగరేణి పరివాహక ప్రాంతం... గోదావరి పరివాహక ప్రాంత ప్రజలకు ముందే హెచ్చరికలు కావడంతో ఆయా ప్రాంతాల ప్రజలు మరింత ఆందోళన చెందుతున్నారు... ఎక్కడో రామగుండంలో భూకంపం వస్తే.. మనమెందుకు భయపడాలని అనుకుంటున్నారా...? అయితే వా భూకంపం 5.0 తీవ్రతతో రానుండటంతో దాని

# భద్రాద్రి జిల్లాలో భయాందోళన...

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభావం హైదరాబాద్, వరంగల్‌తో పాటు ఏపీలోని అమరావతి వరకు ఉండనుందనిఎర్త్ క్వేక్ రీసెర్చ్ అండ్ అనాలసిస్ సంస్థ అఫిషియల్ ట్విటర్ అకౌంట్ ద్వారా తెలియజేసింది. దీంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూడా బూకంపం ప్రభావం ఉండనుందా..? అంటూ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే సదరు సంస్థ చెప్పినట్లుగా జరగవచ్చు... జరగకపోవచ్చు.. కానీ ఒకవేళ జరిగితే తర్వాత పర్యావసనాలు ఏంటని... ఏ మేరకు నష్టం జరుగుతుందో అంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు... గోదావరి పరివాహక ప్రాంతాలో నీటి ఊటలు ఎక్కువగా ఉండటం, అదే విదంగా సింగరేని ప్రాంతం కూడా అతి చేరువడగా ఉండటంతో పైన భూ భాగంగా మామూలుగా కనిపించినా కానీ కింద మొత్తం భూగర్బ గనులు ఉండటంతో భూకంపం వచ్చే ఛాన్సెస్ 50-50 ఉన్నట్లు తెలుస్తోంది...

**– భూకంపం హెచ్చరికలతో కార్మిక ప్రాంతంలో అలజడి...**

పారిశ్రామిక ప్రాంతం.. పారిశ్రామిక కారిడార్ అయిన రామగుండం కేంద్రంగా భారీ భూకంపం, ప్రకంపనలు ఎక్కువగా ఉండనుందని ఇప్పటికే ఎకిక్ సంస్థ వెల్లడించిన నేపద్యంలో సింగరేణి కార్మిక ప్రాంతమైన మణుగూరు, కొత్తగూడెంతో పాటు గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజల్లో అలజడి మొదలైంది. ఎప్పుడైనా ఏ క్షణమైనా 5.0 లాంగిట్యూడ్ తీవ్రతతో ఈ భూకంపం రానున్నట్లు తెలుస్తోంది. అయితే వరంగల్ నుంచి హైదరాబాద్ వరకు ప్రకంపనలు రానున్నట్లు తెలుస్తోంది. జరుగుతుందని నిజంగా చెప్పలేకపోయినా... జరగదనే దీమాతో కూడా ఉండకూడదని పలువురు చెప్పకుంటున్నారు. ఎందుకంటే ఇందుకు నిదన్శనమే గత ఏడాది ములుగు జిల్లాలోని మేడారం అడవుల్లో సంభవించిన భారీ భూకంపంతో ఎంత మేరకు నష్టం వాటిల్లిందో అందరికీ తెలిసిన విషయమే. అయితే ఈ ఏడాది రామగుండం కేంద్రంగా భూకంపం సంభవించనున్నట్లు హెచ్చరికలు రావడం, అది కూడా 5.0 తీవ్రతతో రామగుండం ప్రాంతంలో భారీ భూకంపం రానుండటంతో ప్రజలు మరింతగా భయాందోళన చెందుతున్నారు. దీని ప్రభావం సింగరేణి గనుల ప్రాంతాల్లో ఉండనున్నట్లు పలువురు చెప్పుకోవడంతో ప్రజలు మరింత ఆందోళన చెందుతున్నారు. భూకంప కేంద్రం ఎంత దూరంలో నమోదవుతుందో ఆలోచించాల్సిన విషయమే. లోతైన ప్రదేశాల్లో భూ ప్రకంనలు ఏర్పడితే అంతగా ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు కానీ. అదే పదికిలోమీటర్ల దూరంలోనే ఈ భూకంపం కేంద్రంగా ఏర్పడితే మాత్రం దాని ప్రభావం మరింత తీవ్రంగా ఉండనుందని పలువురు చెప్పుకుంటున్నారు. భూగర్బ గనులు ఉన్న ప్రదేశాల్లో చాలా పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉంది. భూగర్బ గనులు చెల్లా చెదురయ్యే అవకాశాలు ఉన్నాయి.

**– 50-50 ఛాన్సెస్‌తో కొంత ఊరట...**

అయితే భూకంపం వస్తుందని చెప్పిన సూచనలు కొన్ని సార్లు నిజం అవొచ్చు.. కాకపోవచ్చు.. ఖచ్చితంగా నిర్ధారణ అయితే కాదు కానీ వచ్చే అవకాశాలు ఉన్నాయని చెప్తున్నారు. వరంగల్ నుంచి హైదరాబాద్ వరకు అదే విధంగా ఏపీలో అమరావతి వరకు, మహారాష్ట్ర వరకు కూడా తీవ్రత ఉండనుందని వార్తలు రావడంతో ప్రజలు ఓ వైపు ఆందోళన చెందుతున్నారు. మరో వైపు జరగకపోవచ్చు కదా అని కూడా ఆలోచిస్తున్నారు. గత 50 ఏళ్లలో నమోదైన భూపంకాలతో పోలిస్తే గత ఏడాది ములుగు జిల్లా మేడారం అటవీ ప్రాంతంలో ఏర్పడిన భూకంపం బలమైన భూకంపం అని చెప్పవచ్చు.

ఇదే విధంగా రామగుండంలో ఏర్పడితే మాత్రం మైనింగ్, గోదావరి పరివాహక ప్రాంతంలో దీని ప్రభావం కూడా అదే విధంగా ఉండనుందని పలువురు చెప్పకుంటున్నారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఎక్కువగా భూగర్బ జలాలు ఉంటాయి, ఎక్కువగా భూం పాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. నీటి ఊట ఎక్కువగా ఉండటంతో భూమిలోని పలకలు కదిలే అవకాశం ఉండటంతో నది పరివాహక ప్రాంతాల్లో, మైనింగ్ జరిగే ప్రాంతాల్లో ఎక్కు వగా భూ కంపాలు వచ్చే అవకాశాలు ఉన్నట్లు సదరు సంస్థ వెల్లడించింది. ఓపెన్ కాస్టుల భారీ బ్లాస్టింగ్‌లు, గోదావరి పూర్తిగా నీరు లేక భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటుకుపోయి ఇసుకను తోడేళ్ల తోడినట్లు ఇసుక మాఫియాగా ఏర్పడితే భూకంపాలు వస్తాయి.

**– బఫర్ జోన్‌లో భారీ భవంతులకు ప్రమాదమే.?**

భూకంపాల ప్రభావం గోదావరి పరివాహక ప్రాంతాలతో పాటు బఫర్ జోన్లపై కూడా ఎక్కువగా ఉండనుం దని పలువురు చెప్తున్నారు. అయితే జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో కూడా బఫర్ జోన్లలో ఎక్కువగా భారీ భవంతులు, షాపింగ్ మాల్స్ నిర్మాణాలు చేపట్టడం, అధిక వర్షాల సమయంలో రోడ్లపై నీరు నిలవడంతో, వాగులు అధికంగా పొంగి ఒడ్డున నిర్మించిన భవనాలు కూడా కూలిపోతున్న సంఘటనలు కూడా లేకపోలేదు. విద్యానగర్ కాలనీ పంచాయతీ చెరువు పక్కన బఫర్ జోన్‌లో షాపింగ్ మాల్స్, బహుళ అంతస్తులు కట్టారు. వాటికి కూడా ముప్పు ఉండనుంది. కొత్తగూడెం మున్సి పాలిటీ రామాటాకీస్ ఏరియాలో గతంలో బొగ్గు బావి ఉండేది. ఆ సమీపంలో కూడా బహుళ అంతస్తులు కట్టారు.

లక్ష్మీదేవిపల్లి మండలంలో మొర్రేడువాగు ఒడ్డున ఉన్న స్కూల్స్, కాలేజీలతో పాటు శ్రీనగర్‌కాలనీలో మొర్రేడు వాగు పక్కన బహుల అంతస్తుల నిర్మాణాలు కట్టారు. అయితే ఈ బఫర్ జోన్ ఏరియాల్లో ఏదైనా ప్రమాదం జరుగుతుందా...

అధికారులు ముందే హెచ్చరికలు జారీ చేసి ప్రజలను అలెర్ట్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారు. అయితే ఈ భూకంపం గురించి తెలిసిన వెంటనే అధికారులు ఆయా బఫర్ జోన్లలో ముందుస్తు హెచ్చరికలు జారీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

# తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామ రక్ష

(మొదటి పేజీ తరువాయి..)

పిలుపునిచ్చే కార్యక్రమంలో భాగంగా సోమవారం భద్రాచలం చేరుకున్నారు. ఉదయం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం హరిత హోటల్‌లో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రతిని ధులు, సీనియర్ నాయకులతో కలిసి పాత్రికే యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ... కేసీఆర్‌కు, పార్టీ కార్యకర్తలకు మధ్య వారిధిగా ఉంటానని,కార్యకర్తల సమస్యలను కేసీఆర్ దృష్టికి నేను తీసుకెళ్తానని,ఏ చిన్న అవసర మున్నా నన్ను కార్యకర్తలు సంప్రదించవచ్చునని, కార్యకర్తలను కాపాడుకోవడాన్ని బాధ్యతగా భావిస్తానని అన్నారు.తెలంగాణను కాపాడడమే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ప్రథమ కర్తవ్యమని ఉద్ఘాటించారు.కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణను కాపాడే బాధ్యత బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందని,ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులున్నా మూడు పైసలు తేలేదని దుయ్యబట్టారు.ఆత్మీయ భరోసా కింద నిరుపేదలకు డబ్బులు ఇవ్వకుండా కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని అన్నారు. మన కళ్ల ముందే మన తెలంగాణ ఆగమవుతుంటే చూస్తూ ఊరుకోవద్దని,కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అప్పులపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విపరీతమైన అబద్దాలు చెబుతున్నారని,2004లో చచ్చిన పీనుగలా ఉన్న కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకొని అధికారంలోకి వచ్చిందని,2004లోనే తెలంగాణ ఇచ్చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పదేళ్ల ప్రజలను ఏడిపించిందని,వందలాది మంది బిడ్డలను పొట్టనపెట్టుకొని తెలంగాణ ఇచ్చారు తప్పా ఉట్టిగా ఇవ్వలేదు పేర్కొన్నారు. లక్షా 60 వేల కోట్లుపైగా అప్పు తెచ్చిన సర్కారును ప్రశ్నిస్తే బుకాయిస్తున్నారని,తెచ్చిన రుణాన్ని ఏం చేశారని అడిగితే చెప్పబోమని చెబుతున్నారని అన్నారు. తెచ్చిన అప్పులను ఎక్కడ ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు.40 వేల కోట్ల విలువైన భూములను 10 వేల కోట్లకు ప్రభుత్వం తాకట్టు పెట్టిందని,ఆ 10 వేల కోట్లతో రైతు భరోసా, రుణ మాఫీ చేశామని మంత్రులు చెబుతున్నారుకానీ ఇప్పటికీ 60 శాతం మందికి రుణ మాఫీ కాలేదని, 50 శాతం మందికి రైతు భరోసా రాలేదని,మరి ఈ 10 వేల కోట్లు ఎక్కడ పోయినట్లు అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రస్తుత పాలకులు చూడడానికి తెలంగాణ వ్యక్తుల్లా ఉంటారు... కానీ పనిచేసేది తెలంగాణకు వ్యతిరేకంగా అని, కాంగ్రెస్ పార్టీ అనేక కల్లిబొల్లి మాటలు చెప్పిందని, లేనిపోని హామీ ఇచ్చిఅధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని దుయ్యబట్టారు.అన్ని రంగాల్లో తెలంగాణను నెంబర్ వన్ గా నిలబెట్టిన ఘనత కేసీఆర్‌దని,రాష్ట్ర అభివృద్ధి కోసం ఒక్క సెకండ్ కూడా విశ్రాంతి తీసుకోకుండా కేసీఆర్ పని చేశారని,సీతారామ ప్రాజెక్టును నిర్మించి 3.5 లక్షల ఎకరాలకు కేసీఆర్ నీళ్లు అందించారని గుర్తు చేశారు.తెలంగాణ ఉద్యమం పుట్టిందే ఖమ్మం జిల్లా నుంచి అని,1969లో ఖమ్మంలో మొదలైన తెలంగాణ ఉద్యమం రాష్ట్రమంతా పాకిందని పేర్కొన్నారు.భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు బీఆర్ఎస్ పార్టీ బీఫామ్‌పై నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ద్రోహి అని,భద్రాచలంలో ఉప ఎన్నిక వస్తే గెలుపు బీఆర్ఎస్ పార్టీదేనని జోష్యం చెప్పారు.ఇలాంటి ద్రోహులను చాలా చూశామని, కుట్రలను చూశామని,బీఆర్ఎస్ కార్యకర్తలు ఏమరపాటుగా ఉంటే కచ్చితంగా కాంగ్రెస్ తెలంగాణను ఆగం చేస్తుందిమోసపోతే గోస పడుతారని కేసీఆర్ పదే పదే అన్నారు.మోసం చేయడం కాంగ్రెస్ నైజమని పేర్కొన్నారు.

ఈ నెల 27న వరంగల్‌లో జరగబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా భద్రాచలం నియోజకవర్గం నుంచే అధిక సంఖ్యలో కార్యకర్తలు రావాలని ఆశిస్తున్నారని పేర్కొన్నారు. సమావేశంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా, భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తాత మధు, రేగా కాంతరావు, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, వైరా మాజీ ఎమ్మెల్యే చందనవతి, భద్రాచలం నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానె రామ కృష్ణ, బోదబోయిన బుచ్చయ్య పాల్గొన్నారు.

# నేటి యువత రాష్ట్ర దేశ భవిష్యత్తు కు వనరులు

**మధిర ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

నేటి యువత మానవ వనరులుగా దేశ రాష్ట్ర భవిష్యత్తుకు వనరులని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మధిర నియోజకవర్గ కేంద్రంలోనీ రెడ్డి గార్డెన్స్ కళ్యాణమండపంలో ఆయన నేతృత్వంలో సింగరేణి, స్థానిక అధికార యంత్రాంగం సంయుక్త సమన్వయంతో నిర్వహించిన మెగా జాబ్ మేళా కు విశేష స్పందన లభించింది. మధిర నియోజకవర్గం తో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 5287 మంది యువతీ యువకులు వారి వారి అర్హతలను బట్టి ఉద్యోగ అవకాశాల కోసం రావడం జరిగింది. వీరిలో 2325 మందికి ఉద్యోగ నియామక అర్హతలను పొందిన వారిగా గుర్తించారు. ఎంపికైన వారికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కంపెనీల ప్రతినిధులు డాక్టర్ శ్రీజ నియామకపత్రాలనుఅందజేశారు. తొలుత మెగా జాబ్ మేళా ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం లో ఆ కొద్దిమందికే ఉద్యోగాలు దొరికాయని, నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాల కల్పనలో గత ప్రభుత్వ పాలకులు నిరక్ష్యాన్ని ప్రదర్శించారని అన్నారు. ఉద్యోగ నియామకాల కోసం నోటిఫికేషన్లు విడుదల చేసి పరీక్షల నిర్వహణలో లోపాలు, ప్రశ్నాపత్రాల లీకేజీల వంటి కారణాలతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడారని విమర్శించారు.యువత రాష్ట్ర వనరులు, వారు రాష్ట్ర భవిష్యత్తుకు, జిడిపి పెరుగుదలకు, కుటుంబానికి, సమాజానికి పెద్ద ఎత్తున ఉపయోగపడాలన్నారు. రాష్ట్రంలోని గుర్తింపు పొందిన 80 కంపెనీలకు చెందిన యాజమాన్య ప్రతినిధుల సమక్షంలో 5వేల మంది కి వారి అర్హతలను బట్టి ఉద్యోగ ఉపాధి కల్పించే విధంగా ఈ ఉద్యోగమేలాను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.5వేల మందికి యువతకు ఉపాధి కల్పించేందుకు హైదరాబాదులో మరో నాలెడ్జ్ సిటీఏర్పాటుచేస్తున్నామన్నారు. గత పది సంవత్సరాల్లో తెలంగాణ ఆకాంక్షల మేరకు నిరుద్యోగులు, ఉద్యోగులు ఫలితాలుసాధించలేకపోయారన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే దిశగా ప్రజా ప్రభుత్వంలో మూడంచల్లో ఉద్యోగాల కల్పన చేయనున్నట్లు తెలిపారు. వీటిలో ప్రభుత్వ ఉద్యోగాలు, మరొకటి,బహుళ జాతి సంస్థలకు వనరులు ఏర్పాటు చేసి రాష్ట్ర యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కల్పించడం, మూడో విధానంలో ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు రాజీవ్ యువ వికాసం, జాబ్ మేళాలు వంటివి నిర్వహించి స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం జరుగుతుందని డిప్యూటీ సీఎం వెల్లడించారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతంగా రైతు కుటుంబాలే ఎక్కువగా ఉండే మధిర నియోజకవర్గంలో ఉన్న విద్యావంతులైన యువతీ యువకులకు తల్లిదండ్రుల ఆశయాలు కోరికల మేరకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.నేటి యువత రాష్ట్ర దేశ మూల వనరులని వారు లక్ష ్యం కోసం చేసే ప్రతి ఆలోచన మంచిదైతే వారు తప్పకుండా మంచి ఫలితాలు సాధిస్తారని, ఇది దేశ రాష్ట్ర భవిష్యత్తుకు దోహదపడుతుందని మరో మారు పునరుద్గాటించారు.. యువత మత్తు పదార్థాలు, సంఘ విద్రోహశక్తులకు దూరంగా ఉండాలని, అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్ తరాలకు మార్గదర్శకులుగా మారాలని యువతకు పిలుపునిచ్చారు. చివరి దశలో తల్లిదండ్రులు బాధపడకుండా చూసుకోవాలని కోరారు.

మధిర జాబ్ మేళ లో 2,325 ఉద్యోగ పత్రాలు అందించిన కంపెనీ ప్రతినిధులు

మధిరలో సోమవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ప్రముఖ ఫార్మ కంపెనీలు, సాఫ్ట్వేర్ కంపెనీలు, వర్తక వ్యాపార దిగ్గజ కంపెనీలు 80 ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు. జాబ్ మేళాలో ఉద్యోగాల కోసం కోసం మొత్తం 5287 మంది నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.వారిలో అర్హత కలిగిన వారిని 2325 మందిని ఎంపిక చేసి నియామక పత్రాలు అందజేశారు. మరి కొంతమందికి మరోమారు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు.

యువతలో హర్షాతిరేకాలు :

మెగా జాబ్ మేళాలో తమ అర్హతలను బట్టి సముచితమైన వేతనంతో ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఉద్యోగం పొందడం ఎంత కష్టమో అలాంటి పరిస్థితులకు భిన్నంగా మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేసి ఇంత మంచి అవకాశాన్ని కల్పించినందుకు ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వారు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సింగరేణి జిఎం మెరుగు షాలెం రాజు, ఇతర అధికారులు, ట్రైనీ ఐపీఎస్ రిత్విక్ సాయి, సీఐ మధు, తహసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, కమిషనర్ అరిగెల సంపత్ కుమార్, ఎంఈఓ వై ప్రభాకర్, మండలానికి చెందిన సుమారు 90 మంది ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ యూత్ విభాగం మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తా, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, కర్నాటి రామారావు, అద్దంకి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు ఎకరాల సుబాబుల్ తోట దగ్ధం

**బోనకల్, ప్రభాతవార్త :**

మండలంలోని రాయన్నపేట గ్రామ శివారులో ఉన్న సుబాబుల్ తోటలో ఆదివారం ప్రమాదవశాత్తూ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. రాయన్నపేట గ్రామానికి చెందిన కౌలు రైతు బొమ్మినేని హన్మంతరావుకు చెందిన ఐదు ఎకరాల సుబాబుల్ తోటలో ప్రమాదవశాత్తూ మంటలు వ్యాపించడంతో స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. మంటలు అదుపులో కాకపోవడంతో స్థానికులు సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. సుమారు నాలుగున్నర ఎకరాల పైగా మంటలు వ్యాపించడంతో రూ.4 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధిత కౌలు రైతు తెలిపారు.





**- ప్రభుత్వం కౌలు రైతును ఆదుకోవాలి**

**- కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జక్కుల రామారావు**

**- ఏఐకెఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు**

ప్రమాదవశాత్తూ అగ్నికి ఆహుతై ఐదు ఎకరాల సుబాబుల్ తోట దగ్ధమైంది. దీంతో కౌలు రైతుకు తీవ్ర నష్టవాటిల్లింది. ప్రభుత్వం తక్షణమే స్పందించి కౌలురైతును ఆదుకోవాలి. ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులు మండల రైతాంగానికి అందుబాటులో ఉండాలి. పోలీసు అధికారులు కూడా వేసవికాలం రైతులకు అవగాహన కల్పించి, అగ్ని ప్రమాదాలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలి.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో, వాహనాలకు అంతరాయం కలిగిస్తున్న వ్యక్తులకు జరిమానా

**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 21 - ప్రభాతవార్త:**

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పలువురు వ్యక్తులకు జరిమాన విదిస్తూ కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు గురువారం తీర్పు చెప్పారు. కేసులు వివరాలు ఇలా.... పాల్వంచ టౌన్ ఎస్ఐ, డి. రాఘవయ్య వాహనాలు తనిఖీ చేయుచుండగా ఒక్కరు అతిగా మద్యం తాగి తమ తమ వాహనం నడుపు చుండగా అతనిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతిగా మద్యం త్రాగినట్లు రికార్డు కాగా అతనిని కోర్టులో ప్రవేశపెట్టగా అట్టి కేసులో నేరం అంగీకరించి జరిమానా చెల్లించడం తో పాటు ఈరోజు మూడు గంటల పాటు ప్రభుత్వ ఆసుపత్రి పాల్వంచలో మెడికల్ సూపరింటెండెంట్ ఆదేశించిన సర్వీసులను చేయాలని ఆదేశించారు . మరియు కొత్తగూడెం త్రీటౌన్ ఎస్ఐ పురుషోత్తం వాహన తనిఖీ చేయుచుండగా ఒక వ్యక్తి అతిగా మద్యం తాగి వాహ్నన నడుపుచుండగా బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువుగా కొత్తగూడెం కోర్టులో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించగా జరిమానా అతను చెల్లించారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ కె. నరేష్ వాహన తనిఖీ చేయుచుండగా మద్యం త్రాగి 8 మంది వాహనములు




నడుపుచుండగా వారిని పరీక్షించగా మద్యం తాగినట్లు రుజువు కాగా వారిని కోర్ట్ లో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించిన 8 మందికి జరిమానా విధించగా చెల్లించారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్సై జి.విజయ వాహన తనిఖీ చేయుచుండగా ఒక వ్యక్తి వాహనాల రాకపోకలకు అంతరయం కలిగిస్తుండన కోర్టులో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించగా ఒక్కరికి జరిమానా విధించారు.

# ద్విచక్ర వాహనాల దొంగల అరెస్ట్

**- 18 ద్విచక్ర వాహనాలను స్వాధీనం**



**పెనుబల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:**

ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్నఇద్దరు నిందితులను పెనుబల్లి మండలం వీఎం బంజర్ పోలీస్ లు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 18 ద్విచక్ర వాహనాలను స్వాధీనపరుచుకున్నారు. ఆదివారం వీఎం. బంజర్ ఎస్ఐ వెంకటేష్ స్టేషన్ ముందు తన సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితులు పట్టు పడ్డారని కల్లూరు ఏసీపీ రఘు సోమవారం వీఎం. బంజర్ పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఎస్ఐ వెంకటేష్ వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటకు చెందిన మక్కెళ్ళ నాగరాజు, ఖమ్మం జిల్లా సత్తుపల్లి కు చెందిన చల్లా శివ ప్రసాద్ లు వీరి ఇరువురు పట్టు పడ్డారని అన్నారు. వీరిపై అనుమానంతో విచారించగా వీరు దొంగలించిన 18 ద్విచక్ర వాహనాలు వెలుగులోకి వచ్చాయని అన్నారు. వీరి వద్ద నుండి వాహనాలను స్వాధీనపరచుకొని వీరిపై కేసు నమోదు చేసినట్లు ఏసీపీ తెలిపారు. నిందితుల దగ్గర నుండి దొంగిలించిన వాహనాలను కొనుగోలు చేసిన మరో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఏసిపి రఘు తెలిపారు. సమావేశంలో సీఐ మత్తు లింగయ్య, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# ఖననం చేసిన మృతదేహానికి అంత్యక్రియలు



**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 21 - ప్రభాతవార్త:**

ఓ వివాహిత మృతి తో దహనం చేసిన మృతదేహాన్ని రీపోస్ట్ మార్టం చేపట్టారు. అపస్మారక స్థితి తో చికిత్స కోసం తరలించిన అనంతరం మృతి చెందటం తో అనారోగ్య సమస్య గా భావించి యువతి కుటుంబ సభ్యులు ఖననం చేశారు. వారం అనంతరం మృతురాలి పిల్లలు ఘటన పై నోరు విప్పారు. పిల్లల తండ్రి హసీనా బేగంన్ని గోడకు కొట్టడం తో గాయం అయినట్లు కుటుంబ సభ్యులు నిర్ధారణకు వచ్చారు. కొత్తగూడెం కు చెందిన హసీనా బేగం కు మణుగూరు కు చెందిన పఠాన్ అమీన్ ఖాన్‌తో వివాహం అయింది. హైదరాబాదులో చికిత్స పొందుతూ 10రోజుల క్రితం మృతి చెందిన పఠాన్ హసీనా బేగం (36సం) మృతి చెందగా సంప్రదాయ పద్ధతుల్లో ఖననం చేసారు. మణుగూరులో హసీనా భర్త పఠాన్ అమీన్ ఖాన్ (45సం) దాడి చేయటంతో తలకు దెబ్బ తగిలి మృతి చెందినట్లు అనుమానం వ్యక్తం చేస్తూ మణుగూరు పోలీస్ స్టేషన్‌లో మృతురాలి కుటుంబ సభ్యులు పిర్యాదు చేసారు. దీంతో తహశీల్దార్ సమక్షంలో కొత్తగూడెం ఖబ్రస్తాన్ లో శవాన్ని వెలికితీసి శవ పరీక్ష ను అధికారులు నిర్వహించారు.

## నేరాలు-దారుణాలు

# వడదెబ్బకు గురై వ్యక్తి మృతి

**మధిర ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**



వడదెబ్బకు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నిదానపురం గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామ మాజీ సర్పంచ్ బాధాకృష్ణారెడ్డి తెలిపిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన మేసిపోగు. రత్తయ్య(33) అనే వ్యక్తి వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి ఉన్న మేకలను మేపేందుకు పొలానికి తీసుకొని వెళ్ళాడు. విపరీతమైన ఎండ వేడిమికి వడదెబ్బ తగిలి అస్వస్థత పాలై మృతి చెందినట్లు గుర్తించారు. సమాచారం తెలుసుకొని రుకుని అతన్ని ఇంటికి తరలించారు. మృతునికి భార్య ,ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. అతి నిరుపేద కుటుంబానికి చెందిన వీరికి రోజు కూలి పనులు చేసుకుంటే తప్ప గడవని పరిస్థితి. విషయాన్ని మధిర రూరల్ పోలీసులకు సమాచారం అందించగా, వారు ఉంచనామ నిర్వహించి మృతదేహానికి పోస్టుమార్టం కోసం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ప్రమాదవశాత్తు ఇంట్లో అగ్నిప్రమాదం

**-రూ.2లక్షలు విలువైన వస్తువులు దగ్ధం**



**నేలకొండపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్తః**

నేలకొండపల్లి గ్రామం లోని చింతకాయల సురేష్ అనే వ్యక్తి ఇంట్లో సోమవారం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో దాదాపు 2లక్షల విలువ గల ఇంట్లోని సామాన్లు, ఫర్నీచర్, బట్టలు, తలుపులు, ధర్వాజాలు దగ్ధమైనట్లు తెల్పింది. ఇంట్లో వాటర్ హీటర్ ఆన్‌చేసి పెట్టి పొరుగూరు వెళ్ళటంతో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ జరగడంతో ఈ అగ్ని ప్రమాదం జరిగినట్లు సమాచారం, ఈ విషయం తెల్పిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది సకాలంలో వచ్చి మంటలను ఆర్పి వేయడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.



# పార్టీలకు అతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు

**-భూభారతి ద్వారా రైతులకు ఎంతో మేలు**
**-నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా**
**-భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ అభివృద్ధి పథకాలు పేద ప్రజలకు అందేలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, పార్టీలకు అతీతంగా పథకాలు అందేలా చర్యలు చేపడతానని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు అన్నారు. మండల పరిధిలోని పెద్దనల్లబెల్లి గ్రామంలో మట్టా శేఖర్ అనే నిరుపేద కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం పథకం ద్వారా లబ్ధిపొందుతున్న ఆ కుటుంబంలో సహపంక్తి భోజనం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకుడు, పెద్దనల్లబెల్లి మాజీ సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా విద్యుత్, గ్యాస్ రాయితీ, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, పేదలకు సన్నబియ్యం తదితర పథకాలను అమలు చేస్తుందని ఎన్నో సంవత్సరాలుగా రేషన్‌కార్డు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు రేషన్‌కార్డు మంజూరు చేసే ప్రక్రియ త్వరలో కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మాదిరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, మే 01వ తేదీనుంచి దుమ్ముగూడెం మండలంలోని కమలాపురం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని పేదలకు గృహాలు నిర్మించే కార్యక్రమం జరుగుతుందని అన్నారు. దుమ్ముగూడెం మండలంలో సుమారు 1000 నుంచి 1100ల గృహాల నిర్మాణం చేపడతామని అన్నారు. గతంలో ధరణి పోర్టల్ హస్తవ్యస్తంగా తయారైందని, తండ్రి నుంచి కొడుకులకు వారసత్వంగా వచ్చే భూములు ఇంత వరకు కుటుంబసభ్యుల పేరున నమోదు కాక అవస్థలు పడుతున్నారని, రైతులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నా ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. గతంలో రైతులకు ఇచ్చిన అసైన్డ్ భూములు కూడా వారికి హక్కు వచ్చేలా భూభారతి ఉపయోగపడుతుందని అన్నారు. యువత కోసం రాజీవ్, యువజన పథకం ద్వారా నిరుద్యోగులు లబ్ధిపొందేలా రాష్ట్ర ప్రభుత్వం ధరఖాస్తులు స్వీకరించిందని ఆయన గుర్తు చేశారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ కోసం భద్రాచలం డివిజన్‌లో కోట్లాది రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని, భద్రాచలంలోని రామాలయ అభివృద్ధి, పరిసర ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.34కోట్లు నిధులు మంజూరు చేయించానని ఆయన గుర్తు చేశారు. భద్రాచలం డివిజన్ అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నానని, తన శక్తివంచన లేకుండా భద్రాచలం డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా నిధులు మంజూరు చేశామని ఆయన గుర్తు చేశారు. తాలిపేరు ప్రాజెక్టు ద్వారా చర్ల, దుమ్ముగూడెం, మండలాల్లో రెండు పంటలు పండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు త్రిఫేజ్ విద్యుత్ సౌకర్యం లేని రైతులకు త్రిఫేజ్ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. బైరాగులపాడు నుంచి కాశీనగరం, నల్లబెల్లిని కలుపుతూ రెండున్నర



కోట్ల రింగ్‌రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు అయ్యాయని, గంగోలు టూ లక్ష్మీనగరం వరకు రూ.2.30కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు టెండర్ దశల ఉన్నట్లు ఆయన తెలిపారు. అలాగే తూరుబాక గ్రామ సమీపంలో దెబ్బతిన్న కల్వర్టు మరమ్మత్తులు చేపట్టేందుకు ఆర్ అండ్ బీ శాఖ మంత్రితో స్వయంగా మాట్లాడానని, అట్టి పనులు కూడా త్వరలో జరుగుతాయని ఎమ్మెల్యే తెల్లం తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకా శ్రీనివాసరావు, కుంజా శ్రీనివాసరావు, అన్నె సత్యనారాయణమూర్తి, మట్టా వెంకటేశ్వరరావు, తెల్లం హరికృష్ణ, దర్శి సాంబశివరావు, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థాన ఉద్యోగ సంక్షేమ సంఘ నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్షుడుగా అన్నెం శ్రీనివాసరెడ్డి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ ఉద్యోగుల సంక్షేమ సంఘ నూతన కార్యవర్గం సోమవారం టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా అన్నెం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడుగా అమరవాది శేషగోపాలాచార్యులు, కార్యదర్శిగా రవికుమార్ శర్మ, ఉప కార్యదర్శిగా పీ.రామభద్రాచార్యులు, కోశాధికారిగా టీ.రాకేష్, ఉప కోశాధికారిగా కే.విష్ణువర్ధనాచార్యులు, గౌరవ అధ్యక్షులుగా వీ.శ్రావణ్‌కుమార్,జీ. మురళి కృష్ణమాచార్యులు,కే. రామ స్వరూప రాఘవాచార్యులు, వీ.రవీంద్రనాథ్,ఎస్. భవాని రామకృష్ణ, గౌరవ సలహాదారులు కే.ఈ.స్థలశాయి, అమరవాది గోపాలకృష్ణమాచార్యులు, అమరవాది విజయరాఘవన్, కే.శ్రీనివాసరావు, పర్యవేక్షకులుగా ఎస్‌టీజీఏ కృష్ణమాచార్యులు ఎన్నికవ్వగా, కార్యవర్గ సభ్యులుగా ఎల్.సాయిబాబు,ఎం. నందా, ఎం.వీ.లక్ష్మణరావు, కే.సతీష్, చమ్మరాజు సతీష్, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని టీఎన్‌జీవోస్ భద్రాచలం డివిజన్ ప్రెసిడెంట్ డెక్కా నరసింహారావు, గగ్గూరి బాలకృష్ణ, తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కత్తి శ్రీనివాస్, కిషోర్, విష్ణుచార్యులు, తదితర ఆలయ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



## శాఖ గ్రంథాలయానికి పుస్తకాల బహుకరణ



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి శాఖ గ్రంథాలయానికి సోమవారం ప్రముఖ సంఘ సేవకుడు గాదె మాధవ రెడ్డి ద్వారా సదాలత కుటుంబ సభ్యులు రూ.25వేల విలువ గల ఇంజనీరింగ్ విభాగంలోని ఈసీఈ బుక్స్‌ను లైబ్రరీ జానీకి అందజేశారు.ఈ సందర్భంగా లైబ్రేరియన్ జానీ మాట్లాడుతూ... గతంలో 2016లో, 2018లో మాధవ రెడ్డి తల్లిదండ్రుల పేరు మీద బుక్స్ ఇవ్వటం జరిగిందని, అలాగే ఒక ఐదు ఫ్యాన్లు కూడా ఇవ్వడం జరిగిందని,ఇప్పుడు ఇంజనీరింగ్ బుక్స్ వారి ద్వారా ఇప్పించటం సంతోషకరమని అన్నారు. అనంతరం మాధవ రెడ్డి మాట్లాడుతూ ..ఈ గ్రంథాలయంలో చదువుకున్న విద్యార్థిని,విద్యార్థులు పోలీస్ కానిస్టేబుల్‌గా, వీఆర్వోలుగా గ్రూప్ 3, గ్రూప్ 4 గా అలాగే అన్ని రకాల సంస్థలలో కూడా ఈ పది సంవత్సరాలలో చాలామంది ఉద్యోగాలు సాధించటం చాలా గొప్ప విషయమని, ఇంకా ఎంతో మందికి ఈ పుస్తకాలు దోహదపడతాయని ఈ చుట్టుపక్కల ప్రాంతాల వారందరూ కూడా వచ్చి ఈ బుక్స్ ని వినియోగించుకోవాలని, ఖచ్చితమైన ఉద్యోగాన్ని సంపాదించాలని ఆకాంక్షించారు. గ్రంథాలయానికి బుక్స్ అందజేసిన సదాలత, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## రివర్ సైడ్ రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

**-డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ భద్రాచలం అధ్యక్షులు డా. వంది పెద్ది రమేష్ బాబు ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఒంగోలు సహకారంతో దివ్యాంగులకు వీల్ చైర్స్‌ను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రోటరీ తాజా మాజీ గవర్నర్ డాక్టర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ.... భద్రాద్రి లో రోటరీ క్లబ్ రివర్ సైడ్ సేవలు అభినందనీయమని, పేద వారికి సేవ చేయటం ఎంతో ఆనందం కలిగిస్తుందని, దివ్యాంగులైన ఆళ్ల సారిక, బొక్క భానుతేజ, మాధవి లకు వీల్ చైర్ లు ఇవ్వడం సంతోషంగా ఉందని చెప్పారు.క్లబ్ అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ .. ఇప్పటివరకు 5 వీల్ చైర్‌లు పంపిణి చేశామని, మరో మూడు పంచడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గంజి సంపత్ , కోశాధికారి ధనకొండ రాఘవయ్య, క్లబ్ సభ్యులు బాచినేని రామకృష్ణ, గోళ్ల భూపతి రావు,యశోద ఫౌండేషన్ సభ్యులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు , మేకల లత, రాయల రాము, అప్పనదాస్ బాబు ,రాజు పెరియార్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిష్యంలో డాక్టరేట్ అందుకున్న భూక్యా రేణుక

బూర్గంపహాడ్ ,ఏప్రిల్ 22 , ప్రభాతవార్త:




బూర్గంపహాడ్ మండల పరిధిలోని అంజనాపురం గ్రామానికి చెందిన భుక్య రేణుక జ్యోతిష్యంలో ఆర్యన్ పరిశోధన విశ్వవిద్యాలయం వారిచే డాక్టరేట్ ను అందుకున్నారు. భూక్య రేణుక భర్త భూక్య కిరణ్ గాంధీ, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ నీటిపారుదల ఆర్థిక శాఖ అధికారి స్వర్గీయులైన ప్రముఖ భుక్య భోజ్యా నాయక్ కోడలు, నాయక్ కాంప్లెక్స్ ఈ నెల 20 వ తేదీ ఏప్రిల్ లో సింహాచలం లో జరిగిన మెగా జ్యోతిష్య సదస్సు లో జ్యోతిష్యంలో ఆర్యన్ పరిశోధనా విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ లైవ్ ఆస్ట్రో వ్యవస్థాపకులైన డా.నరసింహా స్వామి చేతుల మీదుగా వివాహ సంతాన అంశంలో పరిశోధన చేసినందుకుగాను డాక్టరేట్ అందుకున్నారు. జ్యోతిష్యం లో ఈమే చేసిన సేవలకు గుర్తింపుగా శుక్రాచార్య వేదాంగ వర్చువల్ యూనివర్శిటీ ఆఫ్ ఇండియా నుంచి ఆచార్య బిరుదు చేత సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధునిక కాలంలో మనిషి ఎదురుకొంటున్న సమస్యలకు గ్రహాల కారకత్వాల గురించి జ్యోతిష్య శాస్త్రంలో నిఘూఢమైన విషయాల గురించి అందరికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దాని కోసం మరింత సేవా కృషి చేస్తానని పెర్కొన్నారు.

## పాకాల దుర్గా ప్రసాద్ కు సేవా రత్న పురస్కారం

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



భద్రాద్రిలో ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ ఎల్‌సిఎఫ్ ఫౌండేషన్ ఒంగోలు జాతీయ సేవా రత్న అవార్డ్ కి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారి గృహంలో నిర్వహించిన కార్యక్రమంలో భద్రాద్రి పట్టణ ప్రముఖులు గోళ్ళ భూపతి రావు, తాండ్ర రమణ రావు, డాక్టర్ కృష్ణ ప్రసాద్ ,సుబ్బారావ్, ఆదర్శ కుమార్, శంకర్ రావు, రామిరెడ్డి , శంఖ రావు,తిరుమల రావు, అజీమ్, శరత్, వెంకటాచారి, మూర్తి తదితరులు సన్మానించారు. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ .. పేద వారికి సేవ చేయడం నా బాధ్యత అని భవిష్యత్తులో ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలు భద్రాద్రి మిత్రులతో కలిసి నిర్వహిస్తానని తెలియజేసారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే


దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం శాసనసభ్యుడు డా.వెంకట్రావు దుమ్ముగూడెం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాధీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 46 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మామిడి అశోక్‌కుమార్,సివిల్‌సప్లై డిటీ జీ.రాజు, గిర్ధావర్‌లు కల్లూరి వెంకటేశ్వరరావు, జీ.నర్సింహారావు, సీనియర్ అసిస్టెంట్ మల్లయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. రాజు గిర్ధవార్ కల్లూరి వెంకటేశ్వరావు సీనియర్ అసిస్టెంట్ మల్లయ్య గిర్ధవార్ బి నర్సింహారావు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 24 నుంచి మహంకాళి అమ్మవారి జాతర మహోత్సవాలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణ శివారు ప్రాంతమైన ఎటపాక గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి జాతర మహోత్సవాలు ఈ నెల 24,25,26 తేదీలలో అంగరంగ వైభవంగా జరగనున్నట్లు దేవరబాలుడు బంటు రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 25వ తేదీన అమ్మవారికి 120 డజన్ల గాజులు, 120 కేజీల కుంకుమలతో కుంకుమాభిషేకం, అన్నదానం కార్యక్రమాలు జరుగునని వెల్లడించారు. కాగా భక్తులు అధిక సంఖ్యలో జాతర మహోత్సవంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



## న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్ కార్పస్ ఫండ్ ను 100 కోట్ల నుంచి 500 కోట్లకు పెంచాలి

**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 21 - ప్రభాతవార్త:**

న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్ కార్పస్ ఫండ్ ను 100 కోట్ల నుంచి 500 కోట్లకు పెంచాలని కోరుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి అందచేసే వినతి పత్రం పై న్యాయవాదుల సంతకాలను ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఏ.ఐ.ఎల్.యు. బాధ్యులు కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో సేకరించారు. తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవాదులకు 2019 లో జాబితాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర అడ్వకేటస్ వెల్ఫేర్ ట్రస్ట్ వారు మెడికల్ ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులు న్యాయవాదులకు జారీ చేస్తున్నారని, 2019 తరువాత చనిపోయిన న్యాయవాదుల పేరిట కూడా ప్రీమియం చెల్లిస్తూ కార్డులు జారీ చేస్తున్నారని, దీనివల్ల ఇన్సూరెన్స్ కంపెనీకి లాభం, న్యాయవాదులకు నష్టం కలుగుతున్నదని, కనుక ప్రస్తుతం న్యాయవాదులుగా కొనసాగుతున్న వారి జాబితాను, అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ వారు బార్ కౌన్సిల్ నుంచి తెప్పించుకొని, బార్ అసోసియేషన్ల నుండి ఖాయం చేసుకొని, చనిపోయిన వారి పేర్లను తొలగించాలని, 2019 తరువాత నమోదైన న్యాయవాదులందరికి మెడికల్ ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులు జారీ చేయాలని ఏ.ఐ.ఎల్.యు. నాయకులు డిమాండ్ చేశారు. ప్రస్తుతమున్న రెండు లక్షల రూపాయల భీమా పరిమితిని పది లక్షల రూపాయలకు పెంచాలని, న్యాయవాదుల తల్లి తండ్రులకు కూడా హెల్త్ కార్డులు జారీ చేయాలని, ప్రసవం తో సహా అన్ని చికిత్సలకు హెల్త్ కార్డులు వర్తింప చేయాలని, చనిపోయిన న్యాయవాదులకు కూడా పది లక్షల రూపాయలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, వయోపరిమితితో నిమిత్తం లేకుండా న్యాయవాద కుటుంబ సభ్యులందరికీ హెల్త్ కార్డులు జారీ



చేయాలని, తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సంక్షేమ ట్రస్టు ఉన్న 100 కోట్ల రూపాయల పై వచ్చే వడ్డీ హెల్త్ కార్డుల జారికి సరిపోనందున మరొక 400 కోట్ల రూపాయలు న్యాయవాదుల సంక్షెమ ట్రస్టు కు కేటాయించాలని, వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎల్.యు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు జె.శివరాం ప్రసాద్, కోర్టే కమిటీ కార్యదర్శి కిలారు పురుషోత్తం రావు, రాష్ట్ర మహిళా కన్వినింగ్ కమిటీ సభ్యురాలు గాదె సునంద, జిల్లా కమిటీ సభ్యులు అరికాల రవి కుమార్, డి.రవి కుమార్, కోర్టు కమిటీ సభ్యులు డి. రాజేందర్, సీనియర్ న్యాయవాది వై.వి. రామారావు, న్యాయవాదులు ఏ.పద్మ కళ, పగిడిపల్లి రవి, బి.దేవదాసు, వి.రామకృష్ణ, కె.మహేష్ ఆనంద్, డి.సుబ్రమణ్యం, సి.హెచ్. విజయ్ కుమార్, వై. జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీళ్ళు, డ్రైనేజీ, కరెంట్ సమస్య పరిష్కరించకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తాం..

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 21 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం పట్టణంలో హనుమాన్ బస్తీ, బూడిద గడ్డ గాజులరాజమ్ బస్తి ప్రజలకు మంచినీళ్ల సమస్య తీవ్రతరం అవుతుందని, అప్రకటిత కరెంటు కోతలు ఎక్కువ ఉన్నాయని, క్రమబద్ధీకరణ పట్టాలు ఇవ్వాలని,డ్రైనేజీ పూడికలు తీయాలని తదితర సమస్యలపై పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హనుమాన్ బస్తీ సెంటర్లో ఒక్కరోజు నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో బస్తీ నాయకులు గూగులోతు సక్రం అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ మాట్లాడుతూ... బస్తి లలో సమస్యలు పరిష్కరించాలని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందనే చందంగా కిన్నెరసాని నీళ్ళు 10 రోజులకు ఒకసారి వస్తుందని, అప్రకటిత కరెంట్ కోత ఎక్కువగా ఉందని, డ్రైనేజీ పూడికలు తీయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని తదితర సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. మూడు బస్తీలలో 76 జీవో ప్రకారం క్రమబద్ధీకరణ పట్టాలు ఇవ్వలేదని వారు పేర్కొన్నారు. ప్రజలకు ఎందుకు ఇవ్వడం లేదు అనేది కూడా సమాధానం చెప్పలేని స్థితిలో



అధికారులు ఉన్నారని వారు విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు అవకతవకలు జరుగుతున్నాయని పారదర్శకత లోపించిందని ఇందిరమ్మ ఇండ్ల పేర్లను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సూరం ఐలయ్య, భూక్యా బాబు, ఎన్ ఎస్ రాజు, గిరి ,విజయ్ మోహన్ , రాంబాబు, రాము, చల్ల నరసింహారావు, అల్తాఫ్, సునీల్, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా కర్నాటి కవిత

**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 21 - ప్రభాతవార్త:**

తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు కర్నాటి కవితను కొత్తగూడెం మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి (ఫస్ట్ అడిషనల్ అసిస్టెంట్ సెషన్ జడ్జి)గా నియమితులయ్యారు. ఈ మేరకు నాంపల్లి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నుండి బదిలీపై సోమవారం కొత్తగూడెం కోర్టు కు వచ్చిన ఆమె..బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



## క్రీడా నైపుణ్యం పెంచుకుంటేనే రాణింపు

**- యువత క్రీడా, సాంస్కృతిక రంగాలపై దృష్టి సారించాలి**

**- క్రీడా మైదానాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి జరుగుతోంది**

**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, ఏప్రిల్ 21 - ప్రభాతవార్త:**

గ్రామ, పట్టణ స్థాయి క్రీడాకారులు తాము ఎంచుకున్న క్రీడపై నైపుణ్యాన్ని పెంచుకొని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని కొత్తగూడెం శాసన సభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని ప్రగతి మైదానంలో జరిగిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన క్రీడా కారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... యువత క్రీడా, సాంస్క ృతిక రంగాలపై ద్రుష్టి సారించాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసం, శరీర దారుఢ్యం పెంచడమే కాకుండా ప్రజల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని అన్నారు. యువత అసాంఘిక శక్తులవైపు ఆకర్షితులు కాకుండా భవిషత్తును తీర్చి దిద్దికోవాలని సూచించారు. క్రీడా కారులను ప్రోత్స హించేందుకు క్రీడా మైదానాల్లో మౌలిక వసతుల కల్పనకు నిధులు




కేటాయించడం జరిగిందని, మరిన్ని నిధులు కేటాయించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. క్రీడాకారులు గెలుపు, ఓటమిని సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడల నిర్వాహకులు కూనంనేనిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కందుల భాస్కర్, భూక్య శ్రీనివాస్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, తోట రాజు, దాసరి శ్రీను, బొంకూరి పరమేష్, నిర్వాహకులు స్టార్లిన్, నరేందర్, జేమ్స్, సాయి, బిట్టు, సంతోష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## మే 1 నుంచి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు



**కొత్తగూడెం, ఏప్రిల్ 21 - ప్రభాతవార్త:**

రాష్ట్ర క్రీడా శాఖ, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా క్రీడాశాఖ 2025 సంవత్సరానికి గాను వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను మే 1 నుంచి 31వ తేదీ వరుక నిర్వహించబోతుంది. దీనిలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించే కోచ్‌లతో జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి సమావేశం నిర్వహించి క్యాంపు నిర్వహణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. సుమారు 25 క్యాంపు ఇంచార్జిలు పాల్గొన్నారు. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 30 వేసవి క్రీడా శిబిరాలను మంజూరు చేయడం జరిగిందని, ప్రతీ ఏడాది ఈ సంఖ్య 10కి మాత్రమే పరిమితమై ఉండేదని, కానీ ఈ ఏడాది వాటి సంఖ్య 30కి పెంచడం జరిగిందని, ఈ సమ్మర్ కోచింగ్ క్యాంపులో 14 సంవత్సరాల లోపు బాలబాలికలకు వివిధ క్రీడల పట్ల శిక్షణ కలిపించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఉత్తమ సేవలకు గజమాలతో సత్కారం



**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 21 - ప్రభాతవార్త:**

ప్రభుత్వ హెడ్మాస్టర్‌గా, సామాజిక సేవకురాలిగా ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ ఉమెన్స్ గిల్డ్ ఫౌండర్‌గా విశిష్ట సేవలు అందించి ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా ఎం. జ్యోతిరాణి కి సోమవారం కొత్తగూడెం కృష్ణా ఇన్ హోటల్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా సన్మానం జరిగింది. ఎస్జీఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాసిం, ఉమెన్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు డాక్టర్ నూరి మెహరున్నిసా ,చిట్టిమల్ల శ్వేత ఆధ్వర్యంలో జ్యోతిరాణి లోగాని శ్రీనివాస్ దంపతులకు గజమాలతో సత్కరించారు. శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. తన సర్వీస్ లో ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు విద్యార్థులను తీర్చిదిద్దటంలో రాష్ట్ర,జాతీయస్థాయిలో అవార్డులు అందుకొని అధికారుల ప్రశంసలు అందుకున్న జ్యోతి రాణి శేష జీవితం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఎస్.జి.ఎఫ్ సభ్యులు,ప్రతినిధులు సభ్యులు ఆకాంక్షించారు. ఎస్జీఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, కోశాధికారి చిట్టి మల్ల బ్రహ్మం చారి, జిల్లా ప్రతినిధులు జరీనా, హైమావతి, నసీం పాషా, సోనా, అంజలి,కళ్యాణి, సమ్మయ్య,ఖాదర్ మోహినుద్దీన్,విజయకుమార్, నజీర్,డింపుల్ శర్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానాల్లో సకల సౌకర్యాల కల్పనకు నిరంతర కృషి...

-పేదలకు ప్రభుత్వం వైద్యం చేరువ కావాలి...

- పాల్వంచ ఆస్పత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి వచ్చింది.

- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.

- పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో రూ 1కోటి నిధులతో ఆధునిక థియేటర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే.

పాల్వంచ, ఏప్రిల్ 21 – ప్రభాతవార్త:





ప్రభుత్వ దవాఖానాల్లో సకల సౌకర్యాల కల్పనకు నిరంతర కృషి చేస్తున్నట్టు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తలిపారు. సోమవారం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి(సిహెచ్ సి) లో రూ 1కోటి నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్థోపెడిక్, ఇ.ఎన్. టి. డెంటల్, కంటి, ఓపిడి , ఆపరేషన్ థియేటర్ల ను ఎమ్మెల్యే కూనంనేని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వ వైద్యం మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి వచ్చిందని, విద్య, వైద్యంకు తన మొదటి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. వివిధ వ్యాధులతో ఆసుపత్రికి వచ్చే రోగులతో వైద్యులు, వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సరైన వైద్యం అందించి వారి ప్రాణాలను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు, పాల్వంచ తహసిల్దార్ వివేక్ మున్సిపల్ కమిషనర్ సుజాత, పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ సోమరాజు దొర, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, కొండా వెంకన్న, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డీ సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు, మనేం వెంకన్న, నరహరి నాగేశ్వరరావు, బానోత్ రంజిత్, రవి, భూక్య విజయ్ కుమార్, వేములపల్లి రాజశేఖర్, పైడిపల్లి దుర్గా మహేష్, కుమార్ రాజు విజయ్, రాము, శాంత వర్ధన్, సుమ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిసిహెచ్ఎస్ రవిబాబుని అభినందించిన ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచ, ఏప్రిల్ 21 – ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిహెచ్ఎస్ గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ రవిబాబు కు ఇటీవల జిల్లా నుంచి ఖమ్మం వరంగల్ హైదరాబాదు నగరాలకు రోగులు వెళ్లకుండా జిల్లాలోని అన్ని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో మెరుగైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినందుకుగాను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సెలెన్సీ అవార్డు ఇటీవల వచ్చింది. ఈ సందర్భంగా సోమవారం స్థానిక ప్రభుత్వాసుపత్రి నందు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు డాక్టర్ రవిబాబును శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. పేద ప్రజలకు మరింత కార్పొరేట్ సాయి వైద్యం అందినందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ వివేక్ మున్సిపల్ కమిషనర్ . సుజాత, పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ సోమరాజు దొర, సీపీఐ జిల్లా కార్యదర్శి శ్రీ సాబీర్ పాషా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, సీపీఐ నాయకులు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డీ సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు, మనేం వెంకన్న, నరహరి నాగేశ్వరరావు, బానోత్ రంజిత్, రవి, భూక్య విజయ్ కుమార్, వేములపల్లి రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు కుమార్ రాజు విజయ్, సుమ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ విద్య బలోపేతం కావాలి...

- రూ.37లక్షల నవ నిధులతో పూర్తయిన అభివృద్ధి పనులకు ప్రారంభించిన ఎమ్మెల్యే

- రూ.25లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతిగది టాయిలెట్స్ ప్రారంభం

- రూ.12లక్షలతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

పాల్వంచ, ఏప్రిల్ 21 – ప్రభాతవార్త:



కార్పొరేట్ ప్రవేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ విద్య బలోపితం కావాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆకాంక్షించారు. సోమవారం నవభారత్ కంపెనీ సి ఎస్ ఆర్ నిధులతో రూ: 37 లక్షలతో మండల పరిధిలోని కేశవాపురం ప్రభుత్వ పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గది టాయిలెట్, పట్టణ పరిధిలోని పాలకోయతండాలో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రభుత్వ బడులు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని, త్వరలోనే నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలు, మారుమూల ప్రాంతాలు అభివృద్ధికి సి ఎస్ ఆర్ నిధుల అభివృద్ధికి మరింత సాకారం అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ వివేక్ మున్సిపల్ కమిషనర్ సుజాత, నవభారత అధికారులు ఎంజీఎం ప్రసాద్ ఉప్పుశెట్టి ఖాదరంద్ర బాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా, మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, కొండా వెంకన్న, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డీ సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు, మనేం వెంకన్న, నరహరి నాగేశ్వరరావు, బానోత్ రంజిత్, రవి, భూక్య విజయ్ కుమార్, వేములపల్లి రాజశేఖర్, ఆదినారాయణ, పైడిపల్లి దుర్గా మహేష్, కుమార్ రాజు విజయ్, రాము, శాంత వర్ధన్, సుమ, గంధం నరసింహారావు, ఉపేందర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# సమిష్టి పోరాటాలతో హక్కులు సాధించుకోవాలి...

- మాజీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతా

- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని

పాల్వంచ, ఏప్రిల్ 21 – ప్రభాతవార్త:



. పాల్వంచ: సమిష్టి పోరాటాలతో రిటైర్డ్ ఉద్యోగస్తులు తమ హక్కులు సాధించుకోవాలని కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం స్థానిక రిటైర్డ్ ఉద్యోగస్తుల బిల్డింగ్ వద్ద ఏర్పాటుచేసిన పెన్షనర్స్ డే వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ... మాజీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. పెండింగ్ డిఏలు, పిఆర్సి అమలు, వెల్నెస్ సెంటర్ల స్థాపనకు, ఆరోగ్య బీమా పథకం అమలకు తన వంతు కృషి చేస్తానని, పెన్షనర్స్ భవనంలో మీటింగ్ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే కోటా నుంచి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ వివేక్ మున్సిపల్ కమిషనర్ . సుజాత, సీపీఐ జిల్లా కార్యదర్శి శ్రీ సాబీర్ పాషా, మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, కొండా వెంకన్న, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డీ సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు, మనేం వెంకన్న, నరహరి నాగేశ్వరరావు, బానోత్ రంజిత్, రవి, భూక్య విజయ్ కుమార్, వేములపల్లి రాజశేఖర్, పైడిపల్లి దుర్గా మహేష్, కుమార్ రాజు విజయ్, రాము, శాంత వర్ధన్, సుమ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అశోక్‌నగర్‌కాలనీ పాఠశాలలో జన్మదిన వేడుకలు

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 21 – ప్రభాతవార్త:



మండలంలోని అశోక్‌నగర్‌కాలనీ ప్రభుత్వ మండల పరిషత్ పాఠశాలలో సేఓమవారం తన కుమార్తె కందుకూఇ కీర్తి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, బాటిళ్లు అందజేశారు. నోట్ పుస్తకాలు, బాటిళ్లు, బాక్సులు, పెన్నులు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం దుర్గా భవాని, ఉపాధ్యాయులు శ్రీలత, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- మొక్కజొన్న క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలి**

**- బొంతు రాంబాబు**



**బోనకల్, ప్రభాతవార్త :**

ఇటీవల తెలంగాణ రాష్ట్రం లో కురుస్తున్న అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి అని, మొక్కజొన్న పంట కు క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మండల కార్యదర్శి తూళ్లూరు రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామం ఇంటి ఇంటికి రైతు సంఘం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మండల కార్యదర్శి తూళ్లూరు రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలు ప్రభావం తో సరైన మద్దతు ధర లేక రైతులు వ్యవసాయం వదిలి ప్రత్యామ్నాయం ఎత్తుకునే పరిస్థితి దేశంలో నెలకొంది అన్నారు.మరో వైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న స్వీయ రక్షణ, ప్రతికార సుంకాలు వాణిజ్య పన్నుల యుద్ధం భారత రైతాంగం మరింత నష్టపోయే అవకాశం ఉంటుంది అన్నారు,భారత వ్యవసాయ ఉత్పత్తుల పై అమెరికా కార్పొరేట్ సంస్థలు కన్ను పడింది అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ రైతు భరోసా సంపూర్ణంగా అమలు చేయాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు గూడూరి ఉమా, మండల అధ్యక్షులు కొమ్మినేని నాగేశ్వరరావు, గూడూరి వెంకట నర్సయ్య, మాజీ ఎంపిటిసి పత్తి రాధా కృష్ణ, రైతులు పాల్గొన్నారు




# వైరా మున్సిపాలిటీ ముందు కూరగాయల వ్యాపారస్థుల నిరసన

**వైరా,ఏప్రిల్21,ప్రభాతవార్త:**

వైరా కూరగాయల మార్కెట్‌లో అర్హులైన వ్యాపారస్థులందరికి కూరగాయల మార్కెట్ గదులు కేటాయించాలని డిమాండ్ చేసూనత కూరగాయల వ్యాపారస్థులు సోమవారం మున్సిపాల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నాకు వైరా బిఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. అనంతరం వైరా మున్సిపాల్ చైర్మన్ చింతా వేణుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022లో అర్హులైన 47మంది కూరగాయల వ్యాపారులకు స్థలాలు కేటాయిస్తామని గత ప్రభుత్వం 105 దుకాణాల సముదాయాన్ని నిర్మాణాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రబుత్వం ఏర్పడిన తర్వాత ఆ నిర్మాణాన్ని పూర్తిగా నిలిపివేశారు. ఖమ్మం, సత్తుపల్లి, మధిర వంటి మున్సిపాలిటీల్లో నిర్మాణాన్ని పూర్తి చేసినప్పటికి వైరాలో కక్షపూరిత వాతావరణ ధోరణిలో నిర్మాణాన్ని అడ్డుకున్నారని తక్షణమే నిర్మాణాన్ని పూర్తి చేసి అర్హత వారందరికి దుకాణాలను లాటరీ పద్ధతిలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూరగాయల వ్యాపారస్థులు పాల్గొన్నారు.



# రైల్వే డిఆర్ఎంను కలిసిన అఖిలపక్షం

**- ఆర్‌యుబితో పాటు ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలకై వినతి**

**మధిర ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**



రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం తోపాటు ఎక్స్ప్రెస్ రైళ్ల రాకపోకల కోసం హాల్టింగ్ సౌకర్యాలు కల్పించాలని అఖిలపక్షం రైల్వే డిఆర్ఎం ను కలిసింది. సోమవారం మధిర స్టేషన్ పరిధిలో నిర్మాణాలు జరుగుతున్న అభివృద్ధి పనులు ట్రాక్ పనులు గోడనిర్మానాన్ని పరిశీలించేందుకు డిఆర్ఎం మధిరకు వచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ సిపిఎం కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు ఆయనను కలిసి మధిరలో నెలకొన్న పరిస్థితులను మూడో ట్రాక్ నిర్మాణం లో భాగంగా చేపడుతున్న గోడ నిర్మాణం వలన మధిర పట్టణంలోని ప్రజలు రాకపోకలు సాగించేందుకు జరుగుతున్నాయి ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రైల్వే శాఖ అనుమతించిన క్రమంలో రైల్వే అండర్ బ్రిడ్జిని లేదా రైల్వే అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని, అప్పటివరకు ప్రజలు రాకపోకలు సాగించేందుకు అవకాశాన్ని కల్పించాలని కోరారు. అలాగే మధిరలో గతంలో ఆగిన గౌతమి, సింహపురి రైళ్ల ను తిరిగి ఆపాలని, మధిర ప్రజల దశబ్దాలు గా అడుగుతున్న నవజీవన్, లక్నో రైళ్లు మధిర రైల్వే స్టేషన్ లో ఆగే విధంగా చూడాలని రైల్వే డిఆర్ఎం తోపాటు ఆయనతో వచ్చిన ఉన్నతాధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, నిడమనూరు వంశీ, అద్దంకి రవి, మునుగోటి వెంకటేశ్వర్లు, కర్నాటి రామారావు, బుల్లెద్దు రాజేంద్ర సిపిఎం మండల, పట్టణ కార్యదర్శులు మంద సైదులు, పడకంటి మురళి లతో పాటు పలువురు ఉన్నారు.

# ఘనంగా పోషణ పక్వాడా కార్యక్రమం

**పినపాక ప్రభాత వార్త, ఏప్రిల్ 21:**



అంగన్వాడీ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణ పక్వాడా కార్యక్రమం సితంపేట గ్రామంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీడీపీఓ జయలక్ష్మి, సూపర్వైజర్ సత్యవతి, ఈఓ హేమలత హాజరయ్యారు. సిడిపిఓ జయలక్ష్మి మాట్లాడుతూ మహిళలకు,పిల్లలకు సమతుల్య ఆహారం ఎంతో అవసరమన్నారు. గర్భిణీ మహిళలు మొదటి నెల నుంచి పుట్టిన పిల్లలకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు పోషకాహారం తప్పనిసరి అని సూచించారు. కూరగాయలు, ఆకుకూరలు,పండ్లు ఆహారంలో ఎక్కువ ఉపయోగించడం వలన అధిక పోషకాలు లభిస్తాయని అన్నారు. చిరుధాన్యాల ప్రాముఖ్యతను తెలియపరిచారు. కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు, అన్నప్రాసన,అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు,తల్లులు పాల్గొన్నారు.

# ఫ్రీజర్ బాక్స్ బహుకరించడం అభినందనీయం

**తల్లాడ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

తల్లి జ్ఞాపకార్థం కుమార్తెలు మార్చురీ ఫ్రీజర్ బాక్స్ బహుకరించడం అభినందనీయం అని జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కొనియాడారు. సోమవారం మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో పగడాల కన్నయ్య, దర్గమ్మ ల జ్ఞాపకార్థం వారి కుమార్తెలు గ్రామ పంచాయితీకి ఫ్రీజర్ బాక్స్ అందజేయగా, దయానంద్ ఫ్రీజర్ బాక్స్‌ను గ్రామస్థుల సమక్షంలో పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యులు జీవించియుండగానే కొందరు నరకయాతనకు గురిచేస్తుండగా అలాంటిది తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కుమార్తెలు ఫ్రీజర్ బాక్స్ అందజేయడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, తాళ్ళ జోసెఫ్, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, పులి వెంకట నర్సయ్య, ఎర్రి నరసింహారావు, రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, గోవిందు శ్రీను, తాళ్ళ శ్రీను, కటికి కిరణ్, భుక్యా అంజయ్య, శ్రీను, కోసూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# రాఘవయ్య జ్ఞాపకార్థం అంగన్‌వాడీ కేంద్రానికి వస్తువులు బహుకరణ

**తల్లాడ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

దివంగత ఏనుగు రాఘవయ్య జయంతి సందర్భంగా సన్ రైస్ అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సెంటర్‌కు రూ. 10 వేలు విలువ చేసే వస్తువులు అందజేయడం అభినందనీయం అని తహశీల్దార్ వి. సురేష్ కుమార్, ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు కొనియాడారు. సోమవారం తల్లాడ పంచాయితీ శివారు నారాయణపురంలోని అంగన్‌వాడీ కేంద్రానికి గర్భిణీ స్త్రీలు, బాలింతల కోసం కుర్చీలు, ఫ్యాన్స్, మంచినీటి క్యాన్, ర్యాక్, టేబుల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాఘవయ్య జ్ఞాపకార్థం అంగన్‌వాడీ కేంద్రానికి హితోదికంగా సహకారం అందించడం ముదాహం అన్నారు. ఈ వస్తువులను అంగన్‌వాడీ సిబ్బంది పిల్లలకు, బాలింతలకు ఉపయోగపడేలా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లాడ పంచాయితీ కార్యదర్శి ఎన్‌యుఎంవి. కృష్ణారావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాలతీదాస్, ఏనుగు సుమన్‌బాబు, శివ తదితరులు పాల్గొన్నారు.



# పాడి రైతులు పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి

**- కామేపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ జి.నాగులు**

**కామేపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు సోమవారం ఉచితంగా గాలి కుంటు టీకాలు మండల పశువైద్యాధి కారి డాక్టర్ జి.నాగులు ఆధ్వర్యంలో సిబ్బంది వేయడం జరిగింది.అనంతరం డాక్టర్ జి.నాగులు మాట్లాడు తూ మండలంలో వచ్చే నెల 15 వ,వరకు పశువులకు టీకాల కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందని తెలిపా రు.పాడి రైతులు ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకోవాల ని కోరారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఎన్.రాం బాబు, శిరీష, కార్తీక్, వంశీ, లక్ష్మయ్య, ధర్మ పాల్గొన్నారు.

# గొంతు తడపలేని మిషన్ భగీరథ ..!

**-యేండ్లు గడుస్తున్నా చేతి పంపులే దిక్కు..**
**-ఫ్లోరైడ్ తో ఎముకలు,కిడ్నీ వ్యాధులతో మంచం పడుతున్న ప్రజలు..**
**-శుద్ధ జలం కోసం కొణిజర్ల మండల ప్రజలు ఎదురుచూపు.**

**కొణిజర్ల ఏప్రిల్ 21 ప్రభాత వార్త:**

కోట్లు ఖర్చుపెట్టి ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకం ప్రజల గొంతు తడపలేకపోతోంది... చివరకు ఈ ప్రాంత ప్రజలకు చేతిపంపులే దిక్కయ్యాయి... ఫ్లోరైడ్ ప్రభావంతో కిడ్నీ ఫెయిల్యూర్ తో సహా అనేక జబ్బుల బారిన ప్రజలు పడుతున్నారు... కాంట్రాక్టర్ల కక్కుర్తి శుద్ధ జలం అందించాలని భగీరథ ప్రయత్నాన్ని అడ్డుకుంటుంది.... పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి

ప్రతి ఇంటికి స్వచ్ఛమైన రక్షిత మంచి




నీరు అందించాలనే దృఢ సంకల్పంతో నాటి తెలంగాణా ప్రభుత్వం 2016లో ప్రతిష్టాత్మకంగా 43791 కోట్లు బడ్జెట్ కేటాయించి చేపట్టిన మిషన్ భగీరథ పథకం విజయవంతమైన యావత్ భారత దేశంలోనే గొప్ప పథకంగా కీర్తించబడ్డా కానీ కొందరు కాంట్రాక్టర్ల కక్కుర్తి వ్యవహారంతో పలు గ్రామాల్లో గతంలో గృహ వసరాలకోసం వేసిన పైపు లైన్లకు మిషన్ భగీరథ పైప్ లైన్లను అనుసంధానం చేసి మమా అనిపించి పూర్తయినట్లు లెక్కలు చూపించుకొని




ప్రజా ధనాన్ని అందిన కాడికి దండుకున్నారు. వీరు చేసిన దుర్మార్గపు ఆలోచనా పని ద్వారా చాలా యేండ్ల క్రితం వేసిన పైప్ లైన్లు లీకేజీలతో నీళ్లు కలుషితమై త్రాగే పరిస్థితి కరువైంది. తద్వారా ఆ కాంట్రాక్టర్ల పుణ్యమాని యేండ్లు గడిచినా కూడా రాష్ట్రంలో అనేక మండలాలు, గ్రామాల్లో ప్రజల గొంతులో చుక్క రక్షిత మంచి నీరు పడని దుస్థితి కొనసాగుతూనే ఉన్నదనే సత్యం గొచరిస్తూ నేటికీ కొణిజర్ల మండలంలో అనేక గ్రామాల్లో రక్షిత మంచి నీళ్ల కోసం ఎదురు చూస్తూ ప్రజలు పడుతున్న ఇబ్బందులపై ప్రభాత వార్త ప్రత్యేక కథనం..2016లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన రక్షిత మంచి నీరు అందించడం ద్వారా ఫ్లోరైడ్ ను అరికట్టడం ద్వారా ఎముకలు, కిడ్నీ తదితర వ్యాధుల బారిన పడకుండా ప్రజలను రక్షించాలనే దృఢ సంకల్పంతో ముందడుగు వేసి వేల కోట్లు వెచ్చించి మిషన్ భగీరద పథకాన్ని ప్రవేశపెట్టి రాష్ట్ర వ్యాప్తంగా అమలు ప్రక్రియ పూర్తి కబడ్డా కూడా నేటికీ కొన్ని మండలాలు, వందల గ్రామాలతో పాటు కొణిజర్ల మండలం లో ఏ ఒక్కటి, రెండు గ్రామాలు మినహా మిగతా అన్ని గ్రామాల్లో కూడా స్వచ్ఛమైన రక్షిత మంచి నీరు ప్రజల గొంతులో చుక్క పడని దుస్థితి నేటికీ కొనసాగుతూనే ఉన్నదన్నది అక్షర సత్యం, ఐనా ఇట్టి సమస్యపై అటు అధికార యంత్రాంగంతో పాటు నేడున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కూడా దృష్టి సారించకపోవడం దురదృష్టకారం. మరో ప్రక్కన ప్రజలు సంవత్సరాల తరబడి చేతిపంపులపై ఆధార పడుతూ దడంతో ఫ్లోరైడ్ ప్రభావానికి గురై ఎముకలు, కిడ్నీ తదితర వ్యాధుల బారిన పడుతూ మంచం ఎక్కుతున్న బాధితుల సంఖ్య గ్రామాల్లో రోజు రోజుకి పెరుగుతూ దుర్భర స్థితి కొనసాగుతున్నా, మరో ప్రక్కన ఆ కాస్త చేతిపంపులు కూడా శిదిలావస్థకు గురై పని చేయక నీళ్ల కోసం కేలోమీటర్లు వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తుంది. ఇట్టి సమస్యపై గతంలో సంబందిత ఎంపీడీఓ ను వివరణ కోరగా మిషన్ భగీరథ పథకం పైపు లైన్ మండలంలో అన్ని గ్రామాల్లో వేశారని అట్టి పైపులైన్ ద్వారా ఇంటింటికి ప్రత్యేకమైన మరో పైపులైను వేసి పరి శుభ్రమైన రక్షిత మంచి నీరు అందించాల్సి ఉండగా నాటి భగీరథ పథకం కాంట్రాక్టర్లు కక్రుత్తి మంత్రం పాటించి గతంలో గ్రామాల్లో గృహవసరాలకు వాడుకునే నీళ్ల పైపులకు, మిషన్ భగీరథ పైపులను అనుసందానించి చేతులు దులుపుకున్నారని, వాళ్ళు చేసిన



దుర్మార్గపు కక్రుత్తి పని ద్వారా నేటికీ ప్రజలు స్వచ్ఛమైన రక్షిత మంచినీళ్లకు నోచుకోలేక పోతున్నారని తెలువగా, ఇట్టి సమస్యను పరిష్కరించడం కోసం గ్రామ స్థాయిలో ఉన్న నాయకులు, అధికార యంత్రాంగం, ప్రభుత్వం కూడా ఒక్క అడుగు ముందుకు వేయకపోవడం దురదృష్టం. కాగా ప్రజలు ఫ్లోరైడ్ ప్రభావంతో ఎముకలు, కిడ్నీ, తదితర వ్యాధులతో బాధితులుగా మిగులుతున్న దుస్థితి నేడున్నది. వెంటనే ప్రభుత్వం, సంబందిత అధికారయంత్రాంగం స్పందించి సమస్య పరిష్కారంకోసం కృషి చేసి గ్రామాల్లో ప్రజలందరికీ పూర్తి స్థాయిలో స్వచ్ఛమైన రక్షిత మంచి నీళ్లు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యాభివృద్ధి కొరకు ఐటిడిఏ పీవో సేవలు అభినందనీయం

**-భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు, గిరిజన సాంప్రదాయాలను నేటితరం యువతీ, యువకులు ఆచరించే విధంగా కృషి చేస్తున్న ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ను అభినందిస్తున్నట్లు భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. సోమవారం భద్రాచలం పట్టణం లోని కుర్రాజుల గుట్టలోని ఏహెచ్ఎస్ బాలుర ఆశ్రమ పాఠశాలలో రూ.25 లక్షల 50 వేల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రీ ఫ్యాబ్రికేటెడ్ భోజనశాలను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడీఏ పీవో గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి అహర్నిశలు గిరిజన సంక్షేమం కొరకే ఆయన పాటుపడుతున్నారని,



అనంతరం ఐటిడీఏ పీవో బి రాహుల్ ప్రతిరోజు నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్నది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకొని విద్యార్థులతో కలిసి వారు భోజనం చవిచూశారు. వేసవి సెలవులు ఇవ్వగానే విద్యార్థులు వారి ఇండ్లకు వెళ్లిపోతారని, సంబంధిత ప్రధానోపాధ్యాయులు వార్డెన్ లు పాఠశాలల్లో ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే ఇంజనీరింగ్,గిరిజన సంక్షేమ అధికారులు పాఠశాల నుండి వివరాలు తెప్పించుకొని వేసవి సెలవులు ముగియగానే విద్యార్థినీ విద్యార్థులు వారి పాఠశాలలకు చేరుకునే సమయంలో వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్,ఏ టి డి ఓ అశోక్ కుమార్, హెచ్ఎం నరేందర్,డి ఈ హరీష్, టి ఏ శ్రీనివాసరావు, ఏ ఈ ప్రసాద్, వార్డెన్ మోహన్ మరియు పాఠశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతితో రైతులకు ఎంతో మేలు

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**
**- భూభారతి చట్టంతో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం**
**- రైతులకు భూభారతితో పూర్తి భరోసా**
**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్21 :**

భూభారతి చట్టంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండల కేంద్రంలోని కిన్నెర కళ్యాణ మండపంలో భూభారతి చట్టం-2025పై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని



మాట్లాడారు. రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పంతో కాంగ్రెస్‌ప్రభుత్వం భూభారతి చట్టాన్ని కొత్తగా తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా రికార్డులలో తప్పుల సవరణకు ఆస్కారం ఉంటుందన్నారు. భవిష్యత్‌లో ప్రజలకు భూసమస్యలు తలెత్తకుండా ఈ కొత్తచట్టంతో చెక్‌పెట్టవచ్చునన్నారు. కొత్తగా వచ్చిన భూభారతి చట్టం రైతులందరికి నచ్చేవిధంగా ఉంటుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ.. భూభారతి చట్టం ద్వారా భూవివాదాలకు శాశ్వతంగా పరిష్కారం లభిస్తుందన్నారు. రైతులకు పూర్తిభరోసా ఉంటుందన్నారు. భూములకు సంబంధించి భూవివాదాలు తొలగించి పూర్తిహక్కులు కల్పించేందుకు రాష్ట్రప్రభుత్వం భూభారతి చట్టాన్ని పెట్టిందన్నారు. ధరణి పోర్టల్‌లో లేని పలు సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. ధరణిలో అభ్యంతరాలుంటే సివిల్‌కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, భూభారతి చట్టం ప్రకారం తహశీల్దార్ స్థాయిలో న్యాయం జరగకపోతే ఆర్డీవోకు, అక్కడ సంతృప్తి పొందకపోతే కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్, మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, వ్యవసాయశాఖ ఏడీఏ తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పిటిసి కార్యాలయంలో తేనేటి విందుకు హాజరైన ఎమ్మెల్సీ కవిత

**బూర్గంపహాడ్, ఏప్రిల్ 22,ప్రభాతవార్త:**



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళ నాయకులు, జన జాగృతి అధ్యక్షురాలు ,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భద్రాచలం పర్యటనలో భాగంగా మార్గమధ్యమంలో సోమవారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలోని స్థానిక మాజీ జెడ్పిటిసి కార్యాలయంలో తేనేటి విందుకు హాజరయ్యారు. మాజీ జెడ్పిటిసి దంపతులు కామిరెడ్డి శ్రీలత రామ కొండ రెడ్డి లు స్థానిక నాయకులు తో కలిసి ఆమెకు ఘన స్వాగతం పలికారు. స్థానిక నాయకులను కార్యకర్తలను పరిచయం చేస్తూ ఆమెతో ఫోటో స్టేషన్లో పాల్గొన్నారు. ఆతిథ్యాన్ని స్వీకరించి అందరిని ఆత్మీయంగా పలకరించారు. అనంతరం



ఈనెల 27న జరగబోయే టిఆర్ఎస్ పార్టీ 25వ వార్షికోత్సవ పండుగకు గులాబీ దండు అంతా కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఆమెతో పాటు ఎమ్మెల్సీలు తాత మధు, గాయత్రి రవి, పిఎసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీకృష్ణ, మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని, మాజీ సర్పంచులు సిరి పురపు స్వప్న , వెంకటరమణ, భారతి, శ్రావణి ,వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ పొడియం ముత్యాలమ్మ, ఉద్యమ నాయకులు పోడియం నరేందర్, కురుసం వెంకటేశ్వర్లు, గాద వెంకటరెడ్డి, తోకల సతీష్ , గంగరాజు , దివాకర్ రెడ్డి , శ్రీకాంత్ రెడ్డి ,సాని కొమ్ము రామచంద్రారెడ్డి, నరేష్ ,నరేష్, లోకి రెడ్డి సంతోష్ రెడ్డి ,వెంకట్ రెడ్డి ,రామకృష్ణ , గోడేటి సుధాకర్, మందా ప్రసాద్, చైతన్య రెడ్డి,, కార్యకర్తలు, తదితరు లు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం, ఏప్రిల్ 21 – ప్రభాతవార్త:**

భూగర్భ జలాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో భూగర్భ జలాల పరిరక్షణ పై భూగర్భ జలాల పరిరక్షణ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గృహాలు, పరిశ్రమలు మరియు వ్యవసాయ క్షేత్రాల్లో ఇంకుడు గుంతలు మరియు ఫామ్ పాండ్ లు విస్తృతంగా నిర్మాణాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డ్రిప్ ఇరిగేషన్ ద్వారా 50 శాతం సబ్సిడీ వస్తుందని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీలు పరిధిలో ఇంకుడు గుంతలు త్రవ్వినవారికి ఉచితంగా సిమెంట్ రింగ్ లు మరియు కవర్ షీట్ ను అందిస్తామని ఆయన తెలిపారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో చేపట్టిన వారికి అధికారులు సన్మానం చేయాలని సూచించారు. ఆ వివరాలను రిజిస్టర్లు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని దమ్మపేట, జూలూరుపాడు, చండ్రుగొండ,



సుజాతనగర్, చుంచుపల్లి మండలాల్లో 16 గ్రామాలలో భూగర్భ జలాలు తక్కువగా ఉన్నాయని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పెద్ద ఎత్తున ఇంకుడు గుంతలు ఫామ్ పాండ్ నిర్మాణాలు చేపట్టే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో భూగర్భ జల శాఖ ఏడి రమేష్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పబ్లిక్ హెల్త్ శాఖ ఈఈ రంజిత్, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, అడిషనల్ డీఆర్డిఏ రవి మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్.ఏ.క్యూ. ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**రైస్ మిల్లర్లు ధాన్యం తరుగు తీయవద్దు**

**ధాన్యం కొనుగోలుపై మిల్లర్లు, అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** యాసంగి పంట కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా భారత ఆహార సంస్థ నిర్దేశించిన ఎఫ్.ఏ.క్యూ. ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పాటించని పక్షంలో సదరు కేంద్రాల నిర్వహకులపై చర్యలు తీసుకోనున్నట్లు అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన ఎఫ్.ఏ.క్యూ. ప్రమాణాలను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు తరుగు తీయడానికి వీలు లేదని అన్నారు. యాసంగి సీజన్ లో వచ్చే ధాన్యం జిల్లాలోని రైస్ మిల్లులకు అలాట్మెంట్ చేశామని, కొనుగోలు ప్రక్రియకు మిల్లర్లు సహకారం అందించాలని, ప్రతి మిల్లర్ తప్పనిసరిగా ధాన్యం దింపుకోవాలని అన్నారు.నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యం మాత్రమే కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు పంపుతున్నామని, ఎట్టి పరిస్థితుల్లో తరుగు తీయడానికి వీలు లేదని అన్నారు. ధాన్యం తూర్పారా పట్టిన తర్వాత మాత్రమే రైస్ మిల్లులకు తరలిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు.కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యం తరలించే సమయంలో నాణ్యత ప్రమాణాలను వ్యవసాయ విస్తరణ అధికారి సర్టిపై చేయాలని, నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని మాత్రమే రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్ లు విజయ్ బాబు, సత్యనారాయణ, పవన్ కుమార్, మిల్లర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**



## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కారమయ్యేలా చూడాలి

**మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య**

**ఖమ్మం కార్పొరేషన్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గారు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి, పదరఖాస్తుదారుతో మాట్లాడారు. వారు ఏ డివిజన్ నుండి వచ్చారో, ఏ సమస్యను ఎదుర్కొంటున్నారో తెలుసుకుని,సంబంధిత విభాగాలకు ఆ సమస్యలను అప్పగించారు.కమిషనర్ అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ....ప్రతి దరఖాస్తు వెంటనే పరిశీలించాలి. ముఖ్యంగా రెవెన్యూ సంబంధిత అంశాలు తక్షణమే పరిష్కరించగలిగినవి అయితే, ఇప్పుడే పరిష్కారం చూపించాలి. శానిటేషన్‌కు సంబంధించిన అర్జీలు వచ్చినపుడు అవి పరిష్కరించిన తరువాత సమస్య పరిష్కరమైన ఫోటోలు తీసి వాటిని నేరుగా నాకు పంపించాలి,“ అని స్పష్టంగా ఆదేశించారు.వచ్చిన ప్రతి అర్జీ సమర్థవంతంగా పరిష్కారమయ్యేలా చూడాలని, ఈ ప్రజావాణి ప్రజలకు సేవలు అందించడమే ప్రాధాన్యమని కమిషనర్ అన్నారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగేలా లేకుండా, తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు.ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలు నేరుగా గుర్తించి, అవి పరిష్కారానికి దారితీసేలా చేయడం ద్వారా ఖమ్మం నగరపాలక సంస్థ పౌరులకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తుందని కమిషనర్ తెలిపారు.

ఎండాకాలంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలి



## జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీలకు హార్వెస్ట్ విద్యార్థిని ఎంపిక

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 21, ప్రభాత వార్త:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్.జి.ఎఫ్) వారి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి లో మార్చి నెలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 14 బాలికల ఫుట్ బాల్ క్రీడా పోటీలలో ఖమ్మం జిల్లా జట్టు తరపున హార్వెస్ట్ విద్యార్థిని ఎం. చర్విత పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి, ఈనెల 25 నుండి 29 వరకు మహారాష్ట్రలో జరగబోయే జాతీయస్థాయి అండర్ 14 ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు హార్వెస్ట్ విద్యాసంస్థల యాజమాన్యం తెలియజేశారుఈ సందర్భంగా హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవి మారుత్ , ప్రిన్సిపాల్ ఆర్. పార్వతి రెడ్డి క్రీడాకారిణిని అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో రాణించిన విధంగానే జాతీయ స్థాయిలో కూడా మంచి ప్రతిభ చూపి జిల్లాకు, రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకురావాలని వారు ఆకాంక్షి ంచారు. అలాగే శిక్షణ ఇచ్చిన శిక్షకులను

## అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ**

**ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా రెవెన్యూ అధికారిణి**

**ఖమ్మం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**



ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి, డిఆర్డీవో సన్యాసయ్యతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. తల్లాడ మండలం వెంకటగిరి గ్రామస్థులు డి. వీర నారాయణ, తనకు నీటి పారుదల శాఖ నందు ఉద్యోగంలోకి తీసుకోవాలని ఆర్డరు ఇచ్చారని, హై కోర్టు ఆర్డర్ ప్రకారం తనకు ఉద్యోగంలోకి తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఏవో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని డిఆర్వో ఆదేశించారు.ఖమ్మం నగరానికి చెందిన ఎం. హరి శ్రావణ్ కుమార్ 2016 లో డిగ్రి పూర్తి చేసుకున్నానని, తనకు సదరం సర్టిఫికెట్ ఉందని, తనకు రేషన్ షాపు డీలర్ షిప్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.డి.ఓ,డి.ఎస్.ఓ లకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు పాల్గొన్నారు.

# ఏసీబీకి పట్టుబడ్డ మణుగూరు సీఐ

**- సహకరించిన మరో న్యూస్‌ఛానల్ రిపోర్టర్‌పై కూడా కేసు నమోదు**

**- రూ.లక్ష నగదు స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్21 :** ఏసీబీ అధికారులు నిర్వహించిన దాడిలో మణుగూరు సీఐ సతీష్‌కుమార్‌తో పాటు ఓ ఛానల్ రిపోర్టర్‌గా విధులు నిర్వహిస్తున్న గోపీ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికారు. ఈ మేరకు సోమవారం మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో ఖమ్మం ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పరిధిలోని గుట్టమల్లారం రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబరు 49, 33లలో పలువురు వ్యక్తులు ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా భూవ్యాపారం నిర్వహించినందున సదరు వ్యక్తులపై ల్యాండ్‌గ్రాబింగ్ కేసు నమోదు చేయవలసిందిగా ఇటీవల మణుగూరు తహశీల్దార్ ఎస్‌హెచ్‌వో మణుగూరుకు ఓ వ్రాతపూర్వక ఫిర్యాదును అందజేశారు. ఈ కేసుకు సంబంధించి వివాదాస్పద ప్రభుత్వ భూమిని అమ్మిన వ్యక్తుల పేర్లు బహిర్గతమవడంతో వారిపై కేసు నమోదు కాకుండా చూసేందుకు జరిగిన తంతులో భాగంగా ఈ అవినీతి నిరోధకచట్టం అధికారులు పక్కా సమాచారంతో మణుగూరు పోలీస్‌స్టేషన్‌పై దాడులు నిర్వహించారు. మణుగూరు తహశీల్దార్ ఇచ్చిన ఫిర్యాదును ఆసరగా చేసుకొని ప్రభుత్వ భూమిని అమ్మి సొమ్ముచేసుకున్న వ్యక్తులపై కేసులు నమోదుచేయకపోగా అందుకు పరిహారంగా లంచం ఇవ్వాలంటూ మణుగూరు సీఐ సతీష్‌కుమార్ డిమాండ్ చేసిన నేపథ్యంలో ఆర్థిక లావాదేవాల నిర్వహణ కోసం గోపీ అనే వ్యక్తిని సతీష్‌కుమార్ మధ్యవర్తిగా వాడుకున్నారని ఏసీబీ డీఎస్పీ రమేష్ తెలిపారు. ఇందులో భాగంగా బేతంచర్ల వెంకటేశ్వర్లు, కూరాకుల శ్రీనివాసరావు అనే వ్యక్తులను రూ.4లక్షలు సీఐ డిమాండ్ చేసినట్లుగా తమకు స్పష్టమైన సమాచారం ఉందని తెలిపారు. రూ.3లక్షలు తాను చెల్లించవలసిన బాకీకి బదలాయింపు చేయాలని, రూ.1లక్ష నగదు ఇవ్వాలని సీఐ కోరిన మేరకు మధ్యవర్తి గోపీకి సోమవారం నగదు అందజేస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా దాడిచేసి గోపీని అదుపులోకి తీసుకున్నామని ఏసీబీ డీఎస్పీ తెలిపారు. గోపీ ఇచ్చిన వాగ్మూలం ఆధారంగా మణుగూరు సీఐ సతీష్‌కుమార్‌ను స్టేషన్‌లో విచారించిన మీదట ఇరువురిపై భారత న్యాయసంహిత చట్టంలోని 318(4), 329(3) సెక్షన్లతో పాటు తెలంగాణ స్టేట్ గేమింగ్‌యాక్ట్ సెక్షన్ 5 వీరిపై వినియోగించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టబడ్డ నగదును కలరింగ్ టెస్ట్ చేయగా 2వ నిందితునిగా ఉన్న గోపీ డబ్బు తీసుకున్నట్లుగా రుజువైందన్నారు. వీరిరువురినీ అరెస్ట్‌చేసి ఎస్‌పీఈ అండ్ ఏసీబీ వరంగల్ కోర్టులో హాజరుపరచనున్నట్లు ఆయన తెలిపారు.

## నిరుపేదలకు భోజనం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**ఖమ్మం ఏప్రిల్ 21, ప్రభాత వార్త:**



ఖమ్మంలోని కన్యకా పరమేశ్వరి ఆలయం తోపాటు నగరంలోని ప్రాంతాల్లో భిక్షాటన చేసే యాచకులకు, వృద్ధులకు వికలాంగులకు బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పండ్లు, భోజనం,మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు మాట్లాడుతూ...ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని యాచకులు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడం మంచిదన్నారు.చాలామంది ఎండ దెబ్బకు సొమ్మసిల్లి పడిపోతున్నారని, వారి ఆరోగ్య జాగ్రత్తల దృశ్య తన వంతుగా సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బాలు తెలిపారు. మానవ సేవయే మాధవ సేవగా భావించి తమకు తోచిన రీతిలో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తూ తమ వంతుగా చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. ఎండాకాలంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, రోజురోజుకు ఎండల తీవ్రత పెరిగిపోతున్న నేపథ్యంలో బిక్షాటన చేసే యాచుకులకు, రోడ్ల వెంట ఉండే నిరుపేదలకు తమకు తోచిన రీతిలో ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు సిహెచ్.ప్రవళిక,పంది వేణు,కె.సైదులు,పడిశాల వీరస్వామి, సీతారాములు, కాశయ్య, చక్కయ్య పాల్గొన్నారు.

# ప్రజలకు పార్టీకి మధ్య అనుబంధం మరింత పెరగాలి

- ఉద్యమకారులు, కార్యకర్తల్లో ఉత్తేజం నింపాలి
- రజతోత్సవసభను జయప్రదం చేయాలి
- బీఆర్ఎస్‌శ్రేణులకు పిలుపునిచ్చిన ఎమ్మెల్సీ కల్వంకుంట్ల కవిత

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్21 :





ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరులో పర్యటించిన జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వంకుంట్ల కవిత పార్టీ రజతోత్సవ సంబరాలను పరస్కరించుకొని సభ విజయవంతం కోసం దిశానిర్దేశం చేశారు. సోమవారం మణుగూరు చేరుకున్న ఎమ్మెల్సీ కల్వంకుంట్ల కవిత పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. కవిత రాకను పురస్కరించుకొని పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆమెకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు, ఉద్యమకారులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ప్రజలకు, పార్టీకి మధ్య అనుబంధం తప్పకుండా ఉండాలని ఈ బంధం మరింత పెరిగే దిశగా ప్రతిఒక్కరు కృషిచేయాలన్నారు. బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరిలో ఉత్తేజం నింపడానికి వారందరినీ నిరంతరం కలవడంతోపాటు వారిలో ఉద్యమ ఉత్సాహం ఎల్లప్పుడూ ఉండేలా కృషిచేస్తామని ఎమ్మెల్సీ కవిత హామీనిచ్చారు. ఈ నెల 27న పార్టీ నిర్వహించబోయే రజతోత్సవ ఉత్సవాలను జయప్రదం చేయాలని, వాడవాడల నుంచి జనం సముద్రంలా కదిలివచ్చేలా ఉత్సాహపరిచి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రేణులకు ఆమె పిలుపునిచ్చారు. తొలుత జాగృతి జిల్లా నాయకులు పవన్‌నాయక్ ఇంటిలో తేనేటి విందులో పాల్గొని అనంతరం ఎక్సలెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్‌షరీఫ్ ఇంటివద్ద భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధు, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్, దిండిగల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో రైతులకు ఎంతో మేలు

- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- భూభారతి చట్టంతో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం
- రైతులకు భూభారతితో పూర్తి భరోసా
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్21 :



భూభారతి చట్టంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండల కేంద్రంలోని కిన్నెర కళ్యాణ మండపంలో భూభారతి చట్టం-2025పై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పంతో కాంగ్రెస్‌ప్రభుత్వం భూభారతి చట్టాన్ని కొత్తగా తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా రికార్డులలో తప్పుల సవరణకు ఆస్కారం ఉంటుందన్నారు. భవిష్యత్‌లో ప్రజలకు భూసమస్యలు తలెత్తకుండా ఈ కొత్తచట్టంతో చెక్‌పెట్టవచ్చునన్నారు. కొత్తగా వచ్చిన భూభారతి చట్టం రైతులందరికి నచ్చేవిధంగా ఉంటుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ద్వారా భూవివాదాలకు శాశ్వతంగా పరిష్కారం లభిస్తుందన్నారు. రైతులకు పూర్తిభరోసా ఉంటుందన్నారు. భూములకు సంబంధించి భూవివాదాలు తొలగించి పూర్తిహక్కులు కల్పించేందుకు రాష్ట్రప్రభుత్వం భూభారతి చట్టాన్ని పెట్టిందన్నారు. ధరణి పోర్టల్‌లో లేని పలు సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. ధరణిలో అభ్యంతరాలుంటే సివిల్‌కోర్టుకు వెళ్లాల్సివచ్చేదని, భూభారతి చట్టం ప్రకారం తహశీల్దార్ స్థాయిలో న్యాయం జరగకపోతే ఆర్డీవోకు, అక్కడ సంతృప్తి పొందకపోతే కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవచ్చునని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తిస్థాయిలో సర్వేచేసి మ్యాప్ తయారుచేయనున్నామన్నారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి ఉన్న ప్రతి రైతుకు ఆధార్‌కార్డు లాగే భూధార్ కార్డు జారీచేయడం జరుగుతుందన్నారు. పాస్‌పుస్తకంలో భూమికి సంబంధించిన మ్యాప్‌ను పొందుపరుస్తామన్నారు. పెండింగ్ సాదాబైనామా ధరఖాస్తుల పరిష్కారం, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థలేదని, ఇప్పుడు అప్పీల్ వ్యవస్థ ఉందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలు తెలుసుకోవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్, మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, వ్యవసాయశాఖ ఏడిఏ తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ప్రమాణాలతో ఇందిరమ్మ ఇండ్లు

- గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ జి.శంకర్

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్21 :



తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యమైన ప్రమాణాలతో పాటు పూర్తిస్థాయి మౌళికవసతుల కల్పన ఖచ్చితంగా ఉండాలని గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ జి.శంకర్ పేర్కొన్నారు. సోమవారం మణుగూరులో పర్యటిన ఆయన మండల పరిధిలోని లంకమల్లారం గ్రామంలో నిర్మాణం జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన ఆయన ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ పథకంగా అమలు జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్లు మౌళికవసతుల కల్పనతో కూడి లబ్ధిదారులకు అందించడం జరుగుతుందన్నారు. 400చదరపు అడుగుల స్థలంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లలో ఒకహాలు, బెడ్‌రూమ్, కిచెన్‌తో పాటు శౌచాలయం తప్పనిసరిగా ఉండేలా ప్రమాణాలు పాటించాలన్నారు. ఇంటి నిర్మాణం కోసం మంజూరైన రూ.5లక్షల నిధులలో భాగంగా మొదటివిడతో ప్రతి లబ్ధిదారునికి రూ.1లక్ష జమచేయబడుతుందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన తోలెం సుధ, బండి రాధలు తమ ఖాతాల్లోకి వచ్చిన మొదటివిడత నిధులతో ఇంటి గోడల నిర్మాణాన్ని ప్రారంభించారు. అధికారుల సూచనల మేరకు ఇంటి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ప్రాజెక్టు డైరెక్టర్ జి.శంకర్ లబ్ధిదారులకు సూచించారు. గ్రామంలో మంజూరైన 11ఇండ్లకు ఇప్పటికే బేస్‌మెంట్ పూర్తికాగా వాటిలో 7ఇండ్లకు సంబంధించి ఆన్‌లైన్ ప్రక్రియ కూడా పూర్తైందని, మిగిలినవారికి కూడా ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తిచేసి త్వరగా మొదటివిడత నిధులు విడుదలయ్యేలా చూస్తామని ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం

పినపాక ప్రభాతవార్త, ఏప్రిల్ 21:



మండల పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం పైలట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసిన భూపాలపట్నం గ్రామాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం సందర్శించారు. నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన అయన నాణ్యమైన సిమెంట్,మెటీరియల్స్ వినియోగించి త్వరగతిన ఇళ్ళు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మహిళా లబ్ధిదారులను కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అభిప్రాయాన్ని అడుగుగా పేదవాళ్లకు తినడానికి సన్న బియ్యం ఉండటానికి ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని తమకు ఇలాంటి సంక్షేమ పథకాలు అందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లకు రుణపడి ఉంటాము అని అనగా ఎమ్మెల్యే పాయం సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని,బేస్మెంట్ వరకు పూర్తి చేసిన లబ్దిదారుల ఖాతాలో లక్ష రూపాయలు జమ అయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో పినపాక తహసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపిడిఓ సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గొగ్గలి నాగేశ్వర రావు, కొర్సా ఆనంద్,కోర్స కృష్ణం రాజు,పేరం వెంకటేశ్వరరావు , బందారు సాంబ, నవీన్,అర్జున్, సమ్మయ్య యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

పినపాక ప్రభాతవార్త, ఏప్రిల్ 21:



మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో మండల విద్యాధికారి కొమరం నాగయ్య సోమవారం నోట్ పాఠ్యపుస్తకాలను పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. అనంతరం అయ నమాట్లాడుతూ నోట్ పుస్తకాలు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఐటీసీ భద్రాచలం 3, 4, 5వ తరగతులు చదివే విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు. విద్యార్థులు వేసవి సెలవులలో ఇంటి వద్ద రోజుకు ఒక పేజీ చొప్పున నేర్చుకున్న అంశాలను రాసుకొని పూర్తి చేసి సెలవుల అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులకు తిరిగి అప్పజెప్పాల్సి ఉంటుందన్నారు. విద్యార్థుల రాత నైపుణ్యాలు మెరుగుపడడమే కాకుండా పాఠశాలలో నేర్చుకున్న అంశాలను మరచి పోకుండా పునఃచరణ చేసినట్లు అవుతుందన్నారు. కార్యక్రమంలో సీఆర్పిలు,ఎంఆర్సి సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో రెండు ఒంగోలు జాతి ఆవులు మృతి

- రూ.1.50 లక్షల నష్టం
- బాధిత రైతులను పరామర్శించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి
- నష్టపరిహారం చెల్లించి ఆదుకునేందుకు కృషి

కామేపల్లి,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:





విద్యుత్ షాక్ తో రెండు ఒంగోలు జాతి ఆవులు మృతి చెంది రూ.1,50,000 నష్టం వాటిల్లిన సంఘటన కామేపల్లి మండలం పాత లింగాల గ్రామ శివారులో సోమవారం చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరములు బాధిత రైతుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.గోవింద్రాల గ్రామాని కి చెందిన గిరిజన రైతులు బానోతు నాగ, లాకావత్ చిన్న కు చెందిన రెండు ఒంగోలు జాతి దుక్కి ఆవులు ఉదయం మేత కొరకు వ్యవసాయ చేను కి వెళ్ళగా ఆదివారం రాత్రి వీచిన బలమైన గాలులకు కరెంటు వైరు తెగిపడగా అట్టి వైరు పశువులకు తగిలి మృతి చెందాయి.దీంతో రూ. 1,50,000 నష్టం వాటిల్లిం ది.ఈ సంఘటన సమాచారం తెలిసిన వెంటనే తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శిం చారు.ప్రమాదం పట్ల విచారం వ్యక్తం చేశారు.బాధిత రైతుల ను పరామర్శించారు.కొత్త లింగాల ట్రాన్స్ కో ఏ ఈ ఎన్. శ్రీనివాసులు, మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి.నాగులు తో ఫోన్లో మాట్లాడారు.ప్రమాద వివరాలతో కూడిన నివేదికను ప్రభుత్వానికి సమర్పించి బాధి త రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకునేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్య నారాయణ, సొసైటీ ఉపాధ్య క్షులు గుజ్జలపూడి రాంబాబు, మాజీ ఎంపిటిసి సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, లావుడియా వినోద్, గుండ్ల రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకాహార ఎగ్జిబిషన్

- సాంప్రదాయబద్ధంగా సామూహిక సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం
- పోషక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం
- సూపర్వైజర్ వి.లలితమ్మ

కామేపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:






సంపూర్ణ ఆరోగ్యానికి పోషకాహారం తీసుకోవడం ఎంతో అవసరమని సూపర్వైజ ర్ వి.లలితమ్మ అన్నారు. కామేపల్లి మండలం పొన్నెకల్ రైతు వేదికలో పోషణ పక్షం కార్యక్రమం సెక్టార్ స్థాయిలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 1000 రోజుల ప్రాముఖ్యతను, పోషకాహారం, మిల్లెట్స్ ప్రాముఖ్యతను వివ రించారు.కిషోర బాలికలకు అ వగాహన కల్పించారు. పోషకా హార ఎగ్జిబిషన్ నిర్వహించా రు.సామూహిక సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాస వంటి కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గోవింద్రాల సెక్టర్ సూపర్వైజర్ వి.లలితమ్మ మాట్లాడుతూ ఆకుకూరలు తిని ఆరోగ్యంగా ఉండాలని గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలను కోరారు.ఐసిడిఎస్ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోటే శ్వరి, విజయశ్రీ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు లీలా వినోద,బర్లగూడెం, పొన్నెకల్ హెల్త్ విజిటర్స్,ఏ ఈ ఓ జి.ఉషా, పంచాయతీ కార్య దర్శి వసంత , పొన్నెకల్ అంగ న్వాడి టీచర్లు ఝాన్సీ, జ్యోతి లక్ష్మి, ఆశా కార్యకర్తలు,గోవిం ద్రాల సెక్టార్ అంగన్వాడి టీచ ర్లు పాల్గొన్నారు.

# పదవి విరమణ చేస్తున్న అంగన్వాడీ టీచర్‌కు సన్మానం

కారేపల్లి ఏప్రిల్ 21 ప్రభాతవార్త :

సింగరేణి మండలం పాటిమింది గుంపు గ్రామం నందు పనిచేసి పదవి విరమణ చేస్తున్న అంగన్వాడీ టీచర్ మంగు మరియమ్మకు గ్రామ పెద్దల సమక్షంలో సోమవారం ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ రమణ మాట్లాడుతూ తన 33 సంవత్సరాల సర్వీసులో పిల్లలకు బాలింతలకు ఎంతో సేవ చేసి నార్మల్ డెలివరీ అయ్యేలా పని చేశారన్నారు. పిల్లల పోషణ కోసం తల్లిదండ్రులకు ఆహారానికి సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంచినట్టు తెలిపారు. తన సర్వీస్ కాలంలో ఈ ప్రాంతంలో మంచి పేరు సంపాదించుకున్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బి రజిని ఎం అమృతమ్మ పి రాధమ్మ బి రజిత జి రేణుక సునీత దయగ్రామస్తులు భంక్యా శ్రీనివాస్ గారు, కరపతి వెంకన్నసురపాక సర్వయ్య, తాటి వెంకటెశ్వర్లు, పాయం లక్ష్మయ్య సర్పంక మోహన్, కరపటి రాంబాబు, అంటి నారగేశ్వ రావు. కర్త రవీందర్ , బాచలి జగన్, ఎట్టి జగదీష్, జోగ వెంకట్వేర్లు మరియు స్కూల్ వచర్లు : భూక్యా మంగ్యా నాయక్ తీ. సుధాకర్, అ.కిరణ, సరిత, తదితరులు పాల్గొన్నారు.

# మైక్రో ఫైనాన్సర్ల టార్చర్ తట్టుకోలేక డీఎస్పీ కార్యాలయం ఎదుట మహిళల ఆందోళన

కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 21 – ప్రభాతవార్త:




తామంతా కూలీ నాలీ చేసుకొని జీవించే వారని, మైక్రో ఫైనాన్సుల పేరుతో తమకు లోన్లు ఇచ్చి 24 నెలలు కట్టాలని చెప్పి ఒక నెల ఆలస్యమైతే ఇంటి మీదకు వచ్చేసి దుర్భాషలాడటంతో పాటు తమను టార్చర్ పెడుతున్నారని ఆరోపిస్తూ చుంచుపల్లి మండలం రామాంజనేయ కాలనీ, వెంకటేశ్వర కాలనీలకు చెందిన మహిళల సోమవారం రాత్రి కొత్తగూడెం డీఎస్పీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. రెక్కాడితే కానీ డొక్కడని బ్రతుకులు తమవని, డబ్బులు ఆలస్యమైతే ఇంట్లోని సామాన్లు కూడా దౌర్జన్యంగా ఎత్తుకెళ్తున్నారని, ఇది భరించలేక ఇద్దరు ముగ్గురు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని, చాలా మంది తమ సొంతిళ్లను వదిలేసి వెళ్లిపోయారని, ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలంటే సదరు ఫైనాన్స్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# పాఠశాలకు సౌండ్ బాక్స్ వితరణ

ఇల్లందు టౌన్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:



మండలంలోని ముత్తారపు కట్ట పాఠశాలకు ఖమ్మం కు చెందిన బాలాజీ రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ డైరెక్టర్ బత్తిని శ్రీనివాస్ 9వేల రూపాయల విలువైన హౌజ సౌండ్ బాక్స్, మైక్ ను హెచ్ఎం కబ్బాకుల రవికి అందించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికుమార్, గ్రామ పెద్దలు కిన్నెర నర్స య్య, బుచ్చి రాములు, రాంబాబు, సారయ్య, మహేందర్, పద్మారావు తదితరులు ఉన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు సి.యం.పి.యఫ్ ఖాతా స్లిప్పుల అందజేత

ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:



కాంట్రాక్ట్ కార్మికుల సీఎంపీఎస్ 2023 ముగింపు మొత్తం వివరాలు (స్లిప్స్) జి.యం కృష్ణయ్య అందజేశారు. సోమవారం జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిఎం మాట్లాడుతూ ఒప్పంద కార్మికులు అందరూ కూడా సి.యం.పి.యఫ్ రికవరీ అయ్యే విధంగా చూసుకోవాలని దానివల్ల కలిగే ప్రయోజనాలు ప్రతి ఉద్యోగి తెలుసుకోవాలని తెలిపారు. సి.యం.పి.యఫ్ ఖాతా నందు ఉన్న మొత్తము ఉద్యోగులు తెలుసుకునే విధంగా నూతన విధానాలను అవలంబిస్తామని అన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు సీఎంపీఎఫ్ కు సంబంధించిన రిఫండ్ క్లెయిమ్స్ పొందిన వారికి పే ఆర్డర్లు జిఎం అందజేశారు. ల్యాబ్ టెక్నీషియన్ గా ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మహిళా ఉద్యోగికి ప్రసూతి సెలవు జారీచేయించి సంభందిత రుసుమును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ జి ఎం(ఐఇడి) యం.గిరిధర్ రావు ఏరియా ఇంజనీర్ నరసింహారాజు, డీజీఎం పర్స నల్ మోహన్ రావు, డీజీఎం సివిల్ రవికుమార్, ఫైనాన్స్ మేనేజర్ మధు బాబు, పర్చేస్ ఆధికారి దిలీప్ కుమార్, ఏరియా సెక్యూరిటీ ఆధికారి అంజి రెడ్డి, ఎస్ సి (సివిల్) ఆర్.వెంకటేశం, సీనియర్ పర్స నల్ ఆఫీసర్లు సాయి స్వరూప్, అజయ్ గుర్తింపు సంఘం జనరల్ సెక్రటరీ సారయ్య ప్రాతినిధ్య సంఘం జి.సత్యనారాయణ, అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యాప్రమాణాలు పటిష్టంగా ఉండేందుకు ప్రత్యేక చర్యలు

**-ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

దమ్మపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:





ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పటిష్టంగా ఉండేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. సోమవారం ఇందిరమ్మ బడిబాటలో భాగంగా మండలంలోని మొండివర్రె, సరోజనాపురం, నాగుపల్లి, నాచారం, చలమప్పగూడెం, తొట్టిపంపు, మొద్దులగూడెం, వడ్లగూడెం గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి ఇందిరమ్మ బడిబాట మరో మైలురాయిగా నిలవనుందన్నారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ నాణ్యమైన విద్య, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల సమాజంలో నమ్మకాన్ని పెంచే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీంద్రరెడ్డి, ఎంఇఓ కేసరి లక్ష్మి, ఇరిగేషన్ ఎఇఇ గోపాల్‌రావు, పిఆర్ ఎఇఇ తేజావత్ జంకీలాల్, ఐటిడిఎ ఎఇఇ సుబ్బరాజు, సొసైటీ అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు, మద్దిశెట్టి సత్యప్రసాద్, పార్వతి, జ్యోతి, పాషా, రాధాకృష్ణ, రావు గంగాధర్‌రావు, శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.




## నెట్ సెంటర్ ప్రారంభించిన మెచ్చా

దమ్మపేట రూరల్ ,ఏప్రిల్ 21 ప్రభాతవార్త :



మండల పరిధిలోని మందల పల్లి గ్రామానికి చెందిన పొట్ట కృష్ణ నూతనంగా ఏర్పాటుచేసిన నెట్ సెంటర్ ను అశ్వారావుపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు సోమవారం ప్రారంభించారు. అనంతరం గుండెకు చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అడపా నరసింహారావును పరామర్శించారు. రంగువారి గూడెంలో పంచలు వేడుకలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్, దారా యుగంధర్, మాజీ ఎంపీటీసీ అజయ్ కుమార్, మాజీ కోఆప్షన్ సభ్యుడు బుడే, కాసాని శ్రీను, ఆళ్ళ జంగం, అడపా రాంబాబు, వెంపటి భరత్, గాజుబోయిన ఏసు, యార్లగడ్డ శ్రీను, మద్దెల పుల్లారావు, బలుసు వెంకట్, కొరస వెంకటేష్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంపులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

**- మణుగూరు డివిజన్ జాయింట్ సెక్రెటరీ పూనెం రమేష్**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్21 :



మణుగూరు మండలంలోని ఇసుక ర్యాంపులపై జిల్లా కలెక్టర్‌కు ఆదివాసీ సంక్షేమ పరిషత్ మణుగూరు డివిజన్ జాయింట్ సెక్రెటరీ పూనెం రమేష్ ఫిర్యాదుచేసినట్లు సోమవారం తెలిపారు. మండల పరిధిలోని ఇసుక ర్యాంపుల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంగిసూనత స్థానిక ఆదివాసీల సొసైటీల్లో విభేదాలు సృష్టించి దాడులకు ప్రేరేపిస్తూ రైజింగ్ కాంట్రాక్టర్లు అల్లర్లు సృష్టిస్తున్నారని, ఈ ఇసుక ర్యాంపులపై సమగ్ర విచారణ జరిపి నిబంధనలు ఉల్లంగించిన ర్యాంపులను వెంటనే నిలిపివేసి రైజింగ్ కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఇసుకలోడు విషయంలో నియమనిబంధనలు ఉల్లంగిస్తూ ఒక లారీ సీరియల్ పెట్టినందుకు రూ.1500లు, రెండు బకెట్లు అదనంగా వేసినందుకు రూ.3000లు మొత్తం రూ.4500లు అక్రమంగా వసూలుచేస్తున్నారని, ఇసుకర్యాంపులపై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని ఫిర్యాదులో కోరినట్లు ఆయన తెలిపారు.

## వ్యవసాయ కళాశాలలో పోషణ పక్వాడ్ కార్యక్రమం

అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:




మండల కేంద్రం అశ్వారావుపేటలో గల వ్యవసాయ కళాశాలలో పోషణ పక్వాడ్ కార్యక్రమంను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించి పోషకాహార ప్రాముఖ్యత, రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ జె హేమంత్‌కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైనటువంటి ఆహారాన్ని తీసుకుంటే అదే ఔషదంగా పనిచేస్తుందని తద్వారా ఏ విధమైనటువంటి అనారోగ్య సమస్యలు దరిచేరవన్నారు. ప్రతీ ఒక్కరూ తమ ఆహారంలో పండ్లు, కూరగాయలు, చిరుధాన్యాలు, పాలు, పప్పు దినుసులు సమతుల్యంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం ఐసిడిఎస్ సిడిపిఓ ముత్తమ్మ మాట్లాడుతూ రక్తహీనతను అధికమించడానికి ప్రతీ ఒక్కరూ పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ విజయలక్ష్మి, వ్యవసాయ కళాశాల సిబ్బంది కె నాగాంజలి, డాక్టర్ ఎం రామ్‌ప్రసాద్, శిరీష, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## పాపిడిగూడెంలో పోషణపక్షం కార్యక్రమం

**- చిన్నారులకు హ్యాండ్‌వాష్‌పై అవగాహన**

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:



మండల పరిధిలోని పాపిడిగూడెంలో పోషణపక్షం కార్యక్రమంలో భాగంగా సోమవారం చిన్నారులకు హ్యాండ్‌వాష్‌పై అవగాహన కల్పించారు. అదే విధంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహార పదార్థాల ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ వరలక్ష్మి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే పోషకాల గురించి వివరించారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ కోఆర్డినేటర్ శ్రీకాంత్, అంగన్‌వాడీ టీచర్లు ఉషారాణి, మహాలక్ష్మి, చిన్నారులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితను కలిసిన టీబీజీకేఎస్ బ్రాంచినేత నాగెల్లి

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్21 :




తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) మణుగూరు ఏరియా బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు సోమవారం మణుగూరుకు విచ్చేసిన బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిశారు. ఈ ఏరియాలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్నందుకు గాను నాగెల్లిని ఎమ్మెల్సీ కవిత ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు పవన్‌కుమార్, మస్తాన్, ముఖేష్‌కుమార్, సేవా, కళ్యాణ్‌కుమార్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, రమేష్, రేవన్, మురళీకృష్ణ, రాజ్‌కుమార్, ఇమ్రాన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామా ప్రాజెక్టు నీళ్లు మణుగూరుకు అందించాలి

**- జిల్లా కలెక్టర్‌కు సీపీఎం నాయకుల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్21 :

సీతారామా ప్రాజెక్టు నీటిని మణుగూరు ప్రాంతానికి అందించాలని కోరుతూ సోమవారం మణుగూరు మండల సీపీఎం నాయకులు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, నెల్లూరు నాగేశ్వరరావు, కొడిశల రాములు, హేమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన డిపిఓ

దమ్మపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:



మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి సోమవారం ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ఉన్న ప్రతీ ఇంటికి ఇంకుడు గుంట నిర్మాణం తప్పనిసరిగా చేయించాలని, రైతులు ఉపాధిహామీ పథకం ద్వారా ఫారం పాండ్స్ నిర్మాణం చేయించాలని, వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని, రైతులు మునగ సాగు చేసే విధంగా అవగాహన కల్పించాలని, పంచాయతీలో 100కి తక్కువ కాకుండా కూలీలు వచ్చేటట్లు చూడాల్సిన బాధ్యత కార్యదర్శులదేనని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్‌రెడ్డి, మండలంలోని 31 గ్రామ పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మే 19న దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

**- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్**

**కొణిజర్ల ఏప్రిల్ 21 ప్రభాతవార్త:**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాని నిర్వీర్యం చేస్తూ సంవత్సరం బడ్జెట్ తగ్గిస్తూ వస్తున్నారు సంవత్సరానికి ..2,50,000 కోట్ల రూపాయల కేటాయించాల్సిన నిధులను 2025 సంవత్సరాలను గాను కేవలం 69000 కోట్లు మాత్రమే కేటాయించారు వంద రోజులు జరగవలసిన కరువు పనులు కేవలం 56 రోజులు మాత్రమే జరుగుతున్నాయి ప్రతికూలికి 300 రూపాయలు ఇవ్వాల్సిన ఉండగా కేవలం 150 నుంచి 200 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు అవి కూడా గత సంవత్సరం 25 వేల కోట్లు బకాయి ఉన్నారు ఈ సంవత్సరం పనులు ప్రారంభమై నెలలు గడుస్తున్న ఇంతవరకు పైసా కూడా కూలీలకు పడలేదు అని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ అన్నారు. సోమవారం మండల పరిధిలో గల పల్లిపాడు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాల్లో ముఖ్య అతిధిగా హాజరైన బుర్రి ప్రసాద్ మాట్లాడుతూ వేసవి ఎండలతో అనేక ఇబ్బందులతో ఉపాధి పనికి వెళ్తున్న కార్మికులకు కనీసం మోలిక సౌకర్యాలు కల్పించడం లేదని, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని ప్రతి కూలికి 12,000 రూపాయలు ఇస్తామని, పట్టణాల్లో కూడా ఉపాధికూలీలకు కూడా పని కల్పిస్తామని,150 రోజులు పని కల్పిస్తామని 400 రూపాయలు రోజుకి ఇస్తామని వాగ్దానం చేసి నేటికీ అమలు కాలేదని, మరోవైపు పట్టణంలోని కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను రద్దు చేస్తూ ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నింటి ఆదాని. అంబానీలు తాకట్టు పెడుతూ కారు చౌకగా కట్టబెడుతూ దేశ సంపదను లూటీ చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడీ కార్పొరేట్ శక్తులు కట్టవలసిన 16 లక్షల కోట్ల రూపాయలు రద్దు చేయడం దుర్మార్గపు చర్య అని మరోవైపు లాభాలు వచ్చే ఐదు లక్షల కోట్ల విలువ గలిగిన



పరిశ్రమలను కారు చౌకగా కట్టబెడుతున్నారని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలం అవుతున్నారని, అర్హత కలిగిన ప్రజలందరికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని, ఖాళీ స్థలాల వారికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అందరికీ అందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మే 24 దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె గ్రామీణ బంధు జరుగుతుందని ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు వ్యవసాయ కూలీలు రైతులు పాల్గొని బంధం చేయాలని కోరారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షులు యర్రా తాళ్లపల్లి కృష్ణ వత్సవాయి జానకి రాములు జాజిరి శ్రీనివాసరావు వడ్లమూడి నాగేశ్వరరావు త్రాలపోలు రాధాకృష్ణ కేవీ రెడ్డి నంద్ర ప్రసాద్ బంధం శ్రీనివాసరావు. వెంకట్ రాములు గుమ్మ నరసరావు తూము సుధాకర్ గద్దల రత్తమ్మ ఉప్పర్ల శీను తాలూరు వెంకటేశ్వరావు చిట్టూరి వెంకన్న గాయం తిరుపతిరావు ఇటుకల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామపంచాయితీని క్షయ రహిత పంచాయితీలుగా మార్చడమే లక్ష్యం

**తల్లాడ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

తల్లాడ, కల్లూరు, ఏన్కూరు మండలాల్లోని ప్రతి గ్రామపంచాయితీని క్షయ రహిత పంచాయితీలుగా మార్చడమే లక్ష్యం అని ట్రీట్మెంట్ చికిత్స సూపర్‌వైజర్ వై. సురేష్ అన్నారు. ఖమ్మం జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు సోమవారం తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో కొడవటిమెట్ట గ్రామ పంచాయితీలో క్షయ వ్యాధిపై అవగాహన నిర్వహించి, క్షయ వ్యాధి లక్షణాలున్న 22 మంది నుంచి కళ్లే నమూనాలు సేకరించి ఖమ్మం సిబి నాట్ పరీక్షా కేంద్రానికి పంపిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ డాక్టర్ విజయచందర్, క్షయ వ్యాధి ల్యాబ్ సూపర్‌వైజర్ ఆర్. సంజీవ్‌కుమార్, ఎఎన్ఎం అరుణిమ, అన్నపూర్ణ, ఆశా కార్యకర్త కృష్ణవేణి, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సమస్యలపై ఆగ్రహించిన సిపిఎం

**- వందలాది మందితో ర్యాలీ తహశీల్దార్**

**కార్యాలయం వద్ద ధర్నా...**

**వైరారూరల్,ఏప్రిల్21,ప్రభాతవార్త:**

వైరా మండల పరిధిలో గల గ్రామాల్లో స్థానిక సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గత 15 రోజులుగా సర్వే అధ్యయనం చేసిన సమస్యలపై సిపిఎం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో వందలాదిగా ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం తహశీల్దార్‌కు, మండల అభివృద్ధి అధికారికి మెమోరాండం సమర్పించారు. ఈ భారీ ర్యాలీ ధర్నాలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పాల్గొని మాట్లాడుతూ పల్లెల్లో స్థానిక సమస్యలు అనేకం మా దృష్టికి వచ్చాయని అన్నారు. మిషన్ భగీరథ మంచినీరు అన్ని గ్రామాలకు సరఫరా జరగడం లేదని, గ్రామాల్లో వీధిలైట్లు సమస్య ఉందని, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక పారిశుద్ధ్యం కుంటుపడింది అని అన్నారు. ఉపాధిహామీ పనికి బిల్లులు రావడం లేదని, అందరికి ఉపాధి కల్పించాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్‌కార్డులు, వృద్ధాప్య వితంతు, వికలాంగుల పెన్షన్‌లు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు మహిళలకు నెలకు రూ.2500లు, భూమి లేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు బ్యాంకులో అప్పు ఉన్న ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగులు అందరికి ఉద్యోగాలు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు ఉద్యమాలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని పార్టీ శ్రేణులు ప్రజలు పార్టీచే పిలుపులకు సన్నద్ధులై ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల్లో పరిపాలన వ్యవస్థ లేక



గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. గ్రామాల అభివృద్ధి జరగాలంటే గ్రామానికి రూ.10లక్షలు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్నికోరారు. గ్రామపంచాయతీలకు వెంటనే ఎన్నికలు జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం లాగే ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని అన్నారు. స్థానిక ప్రజా సమస్యలపై అధికారులు ప్రభుత్వం స్పందించి వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, సిపిఎం వైరా రూరల్ మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, మాగంటి తిరుమలరావు, మండల కమిటీ సభ్యులు కిలారు శ్రీనివాసరావు, ద్రోణాదుల నాగేశ్వరరావు, బాణాల వెంకట్రావమ్మ, బాజోజు రమణ, చిత్తారు నాగరాజు, కారుమంచి జయరావు, మేడా శరాబంది, షేక్ మొయిద్దీన్, షేక్ మజీద్, చిత్తారు లక్ష్మణ్, షేక్ జానిమియా, తుమ్మల జాన్ పాపయ్య, రుద్రాక్షల వెంకటాచారి, బాణాల కృష్ణమాచారి, షేక్ మజీద్‌బి, తాళ్లూరి నాగేశ్వరరావు, వెంపటి రాజా, నల్లమల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# సమస్యల సాధనకై ఐక్య పోరాటం జాయింట్ యాక్షన్ కమిటీ నేత

**కారేపల్లి ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్ల సమస్యల పరిష్కారం కై ఐక్య పోరాటం చేయాలని ఖమ్మం జిల్లా ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మల్లెల రవీంద్ర ప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో సోమవారం ఈనెల 25వ తేదీన ఖమ్మంలో జరిగే ఉద్యోగుల సదస్సు సంబంధించి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ ఓ మాట్లాడుతూ తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమాల్లో ఖమ్మం జిల్లా ఉద్యోగులు చోదక శక్తిగా నిలిచారన్నారు ఉద్యోగులు మరి దశ ఉద్యమంలో 42 రోజులపాటు సకలజనుల సమ్మె మిలియన్ మార్చి ఉద్యమ రూపంలో పని చేశారన్నారు. బకాయిలను పి ఆర్ సి నివేదికనతక్షణం అమలు చేయాలన్నారు. జీతాల సవరణ కోసం 50 ఫిట్మెంట్ ప్రకటించాలని పెండింగ్లో ఉన్న వైద్య బిల్లులను వెంటనే క్లియర్ చేయాలన్నారు. జిపిఎఫ్ ఋణాలను త్వరగా మంజూరు చేయాలి మరియు పెండింగ్ బకాయిలను క్లియర్ చేయడంతో పాటు సరెండర్ లీవ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారుఓల్డ్ పెన్షన్ స్కీమ్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (దిశిళీ) రద్దు చేసి, ఓల్డ్ పెన్షన్ స్కీమ్ను పునరుద్ధరించాలని కోరారు.ఈకుబేర్ వ్యవస్థ రద్దు: బిల్లుల క్లియరెన్స్ కోసం ట్రెజరీ విభాగం ద్వారా సాంప్రదాయ విధానాన్ని పున ప్రారంభించాలని సూచించారు.ఉద్యోగులకు గౌరవంఆర్థిక భద్రత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారుఉద్యోగుల కార్పోరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు కనీస వేతన చట్టం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్ డిటి కోటేశ్వరరావు ఆర్ ఐ నరసింహారావు ఏ ఈ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బట్టు శ్రీను పార్థివ దేహానికి నివాళులర్పించిన రాంరెడ్డి గోపాల్ రెడ్డి

**కామేపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**



కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామంలో బట్టు శ్రీను అకాల మరణం చెందడంతో ఆయన పార్థివ దేహానికి తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శిం చా రు. శ్రీను మృతి పట్ల తీవ్ర సం తాపాన్ని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి జగన్నాథ్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ గు జ్జర్లపూడి రాంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మాలోత్ ప్రేమ్ కుమార్, ఎల్. వినోద్ తదితరులు పాల్గొని నివాళులర్పించడం జరిగింది.

## భూక్యా రేణుకకు డాక్టరేట్ అందజేత

పాల్వంచ, ఏప్రిల్ 21 - ప్రభాతవార్త:



డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ నీటిపారుదల ఆర్థిక శాఖ అధికారి, దివంగత భుక్య భోజ్యా నాయక్ కోడలు పాల్వంచ వాస్తవ్యూరాలు భుక్య రేణుకకు డాక్టరేట్ వరించింది. ఈనెల 20 వ తేదీన సింహాచలంలో జరిగిన మెగా జ్యోతిష్య సదస్సులో జ్యోతిష్యంలో ఆర్యన్ పరిశోధనా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ లైవ్ ఆస్ట్రో వ్యవస్థాపకులైన డాక్టర్ నరసింహ స్వామి చేతుల మీదుగా వివాహ సంతాన అంశంలో పరిశోధన చేసినందుకుగాను డాక్టరేట్ అందుకున్నారు. జ్యోతిష్యంలో ఈమే చేసిన సేవలకు గుర్తింపుగా శుక్రాచార్య వేదాంగ వర్చువల్ యూనివర్శిటీ ఆఫ్ ఇండియా నుంచి ఆచార్య బిరుదు చేత సత్కరించడం జరిగింది. ఆధునిక కాలంలో మనిషి ఎదురుకొంటున్న సమస్యలకు గ్రహాల కారకత్వాల గురించి జ్యోతిష్య శాస్త్రంలో నిఘూఢమైన విషయాల గురించి అందరికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని దాని కోసం మారింత సేవా కృషి చేస్తానని పెర్కొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత పర్యటనకు కదిలిన బీఆర్ఎస్ శ్రేణులు

- రాఘవ ఆధ్వర్యంలో 50 కార్లలో తరలిన కార్యకర్తలు
- ఘనస్వాగతం పలికిన మాజీ మంత్రి వనమా

పాల్వంచ, ఏప్రిల్ 21 - ప్రభాతవార్త:



ఉద్యమనాయకురాలు, జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం భద్రాచలంలో పర్యటించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం బీఆర్ఎస్ శ్రేణులతో మాజీ మంత్రి వనమా నాయకత్వంలో వనమా రాఘవ ఆధ్వర్యంలో 50 కార్లలో వందలాదిగా కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వనమా రాఘవ ఆధ్వర్యంలో భద్రాచలం చేరుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలుజై తెలంగాణ జై జాగృతి జై కవితక్క జై వనమా అంటూ హోరేత్తిన నినాదాలు చేశారు. పెద్దాయన వనమా గారు ఎలా ఉన్నారు అంటూ కల్వకుంట్ల కవిత ఆప్యాయంగా పలకరించారు. రాములవారి శాలువాతో కవితమ్మను సన్మానించిన వనమాభద్రాచల సీతారాములవారి ప్రతిమను కవితక్కకు బహుకరించి స్వాగతం పలికారు. వనమా రాఘవ వెంట వచ్చిన కొత్తగూడెం నియోజవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలను, ఉద్యమకారులను ప్రేమతో కల్వకుంట్ల కవిత పలకరించారు.



## 28న సత్తుపల్లిలో భూ భారతిపై అవగాహన సదస్సు...

సత్తుపల్లి ఏప్రిల్ 21 ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం రైతుల ప్రయోజనార్థం రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై ఈనెల 28వ తారీఖున సత్తుపల్లి ఎంఆర్ గార్డెన్ లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ యోగేశ్వరరావు సోమవారం పత్రికలకు తెలిపారు. మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రభుత్వ శాఖల అధికారులతో భూభారతి చట్టం అమలు తీరుపై అధికారులతో తాసిల్దార్ యోగేశ్వర రావు సమీక్ష జరిపారు. ఆరోజు జరిగే సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజుముల్ ఖాన్ కల్లూరు ఆర్డిఓ ఎల్ రాజేంద్ర గౌడ్ తదితర అధికారులు హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి పట్టణ మరియు మండల స్థాయిలోని అధికారులు రైతులు హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని తాసిల్దార్ యోగేశ్వరరావు కోరుతున్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు ఎంపీ ఓ టి కృష్ణ డిప్యూటీ తాసిల్దార్ శివకుమార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాన్మియా ఇతర శాఖల అధికారులు హాజరైన వారిలో ఉన్నారు.

## గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించండి

సత్తుపల్లి ఏప్రిల్ 21 ప్రభాతవార్త :




రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పోషణ్ పక్వాడ్ పక్షం కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి ప్రాజెక్టు పరిధిలోని సత్తుపల్లి సెక్టార్ జీనుగుపల్లి అంగన్వాడి కేంద్రంలో సోమవారం సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సుజాత మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు తీసుకోవలసి ఆహారం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేయడం జరిగింది. గర్భిణీ నుండి బిడ్డకు 2 సంవత్సరాలు వచ్చే వరకు 1000 రోజులు దశ అని ఈ దశలో బిడ్డ మెదడు 80 అభివృద్ధి చెందుతుంది వ్యాధి నిరోధక శక్తి ఎక్కువ ఉంటుందని సుజాత తెలియజేయడం జరిగింది. ఈ వయస్సులోనే పిల్లలకు సరైన పోషకహారం అందించాలని ఆమె తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తల్లులు హాజరైన వారిలో ఉన్నారు.

## నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

తల్లాడ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

తల్లాడ మండలంలో పలు చోట్ల ఇటీవల కాలంలో అకాల వర్షాలకు వరి, మిరప, మొక్కజొన్న పంటలకు విపరీతంగా నష్టం వాటిల్లగా సోమవారం తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటి ఆధ్వర్యంలో మండల పరిధిలోని గోపాలపేటలో తడిచిన ధాన్యాన్ని రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అనేక చోట్ల ఇటీవల కురిసిన భారీ వర్షాలకు విపరీతంగా నష్టపోయారని, నష్టపోయిన రైతాంగాన్ని వ్యవసాయ శాఖ నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందించి, రైతులను ఆదుకోవాలని, కొనుగోలు సెంటర్ల వద్ద తార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచాలని, ధాన్యానికి సరిపోయే గన్ని బ్యాగ్‌లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డపిన్ని పాపయ్య, పి. వెంకటయ్య, చల్లగొండ కృష్ణయయ, పారసాని సత్యనారాయణ, దిరిశాల రవి, సుబ్బారావు, దొడ్డపిన్ని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## ముగ్గురు మంత్రులు విమర్శించే అర్హత నీకు లేదు

- ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి

కల్లూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :



ముగ్గురు మంత్రులు విమర్శించే అర్హత నీకు లేదు అని ఎమ్మెల్సీ కవితను ఉద్దేశించి ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమయంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి మాట్లాడుతూ.. లిక్కర్ మాటలు మా ప్రాంతానికి అక్కరకు రావు కవితక్క అని అన్నారు. అసలే మీరు మంచిదాన్ని కాను అన్న సంగతి మా ప్రాంత ప్రజలకు ఆదివారం రాత్రి మా మండలానికి వచ్చిన తరువాతే తెలిసింది అన్నారు. కెసిఆర్ బిడ్డగా మా ప్రాంతానికి వచ్చారు.. శుభకార్యానికి వచ్చారు, వారు కష్టపడిన సొమ్ముతో మీకు స్వాగతం పలికారు. తిన్నామా.. 90 ఎమ్.ఎల్. నీళ్ల తాగమా అనేదే మీ పరిధి అంతే గాని ఖమ్మం జిల్లా ముద్దు బిడ్డలు పొంగులేటి, భట్టి, తుమ్మల, మట్టా ల గురించి లేనిపోని వ్యాఖ్యలు చేస్తే సహించం అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, ఏనుగు సత్యంబాబు లక్కినేని కృష్ణ, లింగబోయిన పుల్లారావు, కె.వి.ఆర్, ఆలకుంట నరసింహారావు, వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్ దారా రంగ, జిల్లెల్ల కృష్ణారెడ్డి, పాపబత్తిని నగేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలకు కేటాయించిన రూ.28.35 కోట్లు నిరుపేద రైతులకు కేటాయించాలి

- ప్రజావాణి కార్యక్రమంలో తహసీల్దార్‌కు వినతి

కల్లూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :




కల్లూరు ప్రజా వాణి కార్యక్రమం లో భాగంగా సోమవారం తెలంగాణ ప్రభుత్వము ఒక పత్రికా ప్రకటనలో తెలిపిన రుణమాఫీ రైతు భరోసా ఫ్లెక్సీలకు రూ 28.35 కోట్లు ప్రకటించే కన్నానిరుపేద రైతులకు గాని, రుణమాఫీ కానీ రైతులకు, ధాన్యం తడిసిన రైతులకు అంద చేయటం వల్ల రైతులకు కొంత మేలు జరుగుతుందని ప్రజావాణి కార్యక్రమం లో కల్లూరికి చెందిన న్యాయవాది పెద్దబోయిన రామ నరసింహారావు కల్లూరు ఎమ్మార్వో పులి సాంబశివుడుకి వినతి పత్రం అందజేశారు.

## ఈ నెల 27న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

పెనుబల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:

టేకులపల్లి మోడల్ స్కూల్లో అడ్మిషన్స్ కోసం నిర్వహించే ప్రవేశ పరీక్ష ఈ నెల 27 ఆదివారం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ టి.బి.రూపస్ ఒక ప్రకటనలో తెలిపారు. 27 ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఆరో తరగతి ప్రవేశాలకు పరీక్ష ఉంటుందని, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు 7 నుండి 10 తరగతి లకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. హాల్ టికెట్స్ మీసేవ కేంద్రాల నుండి పొంది సిద్ధంగా ఉండాలని చెప్పారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం..



- భగత్ వీడులో ఘనంగా పోషణపక్షం
- హాజరైన తహసీల్దార్ కరుణ శ్రీ

**కూసుమంచి, ఏప్రిల్ 21, (ప్రభాతవార్త) :**

తిరుమలాయపాలెం ప్రాజెక్ట్ కూసుమంచి మండలం నాయకన్ గూడెం సెక్టార్ పరిధిలో పోషణ పక్షంలో భాగంగా సోమవారం సామూహిక సీమంతాలు, అన్నప్రాసనలు, అక్షరాభ్యాసం, ఫుడ్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుమలాయపాలెం ప్రాజెక్టు సీడీపీఓ కవిత గర్భిణీలను ఉద్దేశించి ప్రసంగిస్తూ 1000 రోజుల ప్రాముఖ్యత గర్భిణీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఐఎఫ్ఎ రక్తహీనత వీటన్నిటి గురించి వివరించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కూసుమంచి మండలం ఎమ్మార్వో కరుణశ్రీ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, తీసుకోవాల్సిన పోషకాహారం గురించి వివరించారు.. అలాగే నాయకన్ గూడెం సబ్ సెంటర్ డాక్టర్ ఆశ మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవలసిన ఐరన్, కాల్షియం టాబ్లెట్స్, గర్భిణీల ఏఎన్సీ ల గురించి వివరించారు. హాజరైన వారందరి చేత పోషణ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి, ఐసీడీఎస్ సూపర్ వైజర్, అంగన్వాడీ టీచర్స్, భగత్ వీడు తండా, ప్రైమరీ స్కూల్ టీచర్స్ పంచాయతీ సెక్రటరీ, ఏఎన్ఎం, ఆశా వర్కర్స్ గ్రామంలో ఉన్న పెద్దలు పాల్గొన్నారు..

## పాలేరు సెక్టారులో..




పాలేరు సెక్టార్ పరిధిలో పోషణ పక్షంలో భాగంగా సామూహిక సీమంతాలు అన్నప్రాసనలు, అక్షరాభ్యాసం ఫుడ్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుమలాయపాలెం ప్రాజెక్టు సీడీపీఓ కవిత, కూసుమంచి మండలం మెడికల్ ఆఫీసర్ సాయికుమార్, పాలేరు సబ్ సెంటర్ ఏఎన్ఎం, ఐసీడీఎస్ సూపర్వైజర్స్ పుష్పవతి, రమాదేవి, సువర్చల, ఉమ, అంగన్వాడీ టీచర్స్, పంచాయతీ సెక్రటరీ హరీష్, సైదులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్స్, హెల్త్ సూపర్వైజర్ కిరణ్, గ్రామంలో ఉన్న పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారుల డుమ్మా..?

- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న అధికారులు
- అందుబాటులో లేని మిషన్ భగీరథ ఏఈ, పంచాయతీ రాజ్ ఏఈ, ఎంఈఓవో, మత్స్యశాఖ అధికారి, ఆర్ అండ్ బీ ఏఈ, ఉపాధి హామీ ఏపీవో..
- ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్న వైనం
- కలెక్టర్ తక్షణమే చర్యల తీసుకోవాలని డిమాండ్
- అధికారుల తీరుతో అభాసు పాలవుతున్న ప్రజాపాలన





**కూసుమంచి, ఏప్రిల్ 21 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు డుమ్మా కొడుతున్నారు. వారు అసలు కార్యక్రమానికి నెలలో ఎన్నిసార్లు హాజరవుతున్నారనేది కూడా అంతుబట్టకుండా ఉంది. వివరాల్లోకి వెళితే...సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఉపాధి హామీ ఏపీవో, పంచాయతీ రాజ్ ఏఈ, ఆర్ అండ్ బీ ఏఈ, మిషన్ భగీరథ ఏఈలు హాజరుకాక పోవడం విచారకరం. అసలే వేసవిలో మండలంలోని అనేక గ్రామాలలో నీటి ఎద్దడి నెలకొని ఉంటే తాగునీరు సరఫరాకు సంబంధించిన నివేదిక అందజేయాల్సిన ఏఈ ప్రజావాణికి సంబంధిత అధికారికి సమాచారం లేకుండా గైర్హాజరు కావడం పట్ల మండల కార్యాలయానికి వచ్చిన బాధితులు, మండల ప్రజలు అధికారుల తీరుపై మండి పడుతున్నారు. మండలంలోని అనేక గ్రామాలలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తుంటే సంబంధిత నివేదిక అందించాల్సిన ఉపాధి హామీ మండలస్థాయి అధికారి ఏపీవో గైర్హాజరు పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మండలంలో నిర్వహించబడుతున్న ప్రతి డిపార్ట్ మెంట్ నుంచి తమ శాఖ ప్రతినిధిగా హాజరు కావాల్సిన అధికారుల ప్రజావాణి పట్ల అలసత్వం వహించడంపై సర్వత్రా ఆందోళన నెలకొంది. అధికారులు ప్రజలకు, ప్రభుత్వానికి జవాబుదారీ తనంగా ఉండాల్సింది, ప్రజలకు అందుబాటులో లేకపోవడంపట్ల మండలప్రజలలో అసహనం వ్యక్తం అవుతుంది. అంతేకాకుండా ఆర్ అండ్ బీ ఏఈ తన ఇష్టారాజ్యంగా ప్రజావాణి పట్ల వ్యవహరించడం పై గతంలో పలు వార్త పత్రికలలో కథనాలు వచ్చినా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం చర్చనీయాంశం అయింది. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగం నుంచి ఏఈ హాజరు కావాల్సి ఉన్నా ఆ అధికారి ప్రజావాణి విస్మరించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు మండలప్రజలు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణిపై విచారణ జరిపించి, గైర్హాజరు అవుతున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

**నేలకొండపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్తః**



నేలకొండపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు సోమవారం ఖమ్మంకు చెందిన మీనాక్షి కంటి హస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. కంటి సమస్యలు ఉన్న రోగులకు డాక్టర్ కే.శ్రీధర్‌గౌడ్ ఉచితంగా కంటి పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. అతి తక్కువ ధరలకే సైట్ అద్దాలు ఇచ్చారు. కంటి శుక్లం ఆపరేషన్‌లు అవసరమైన కంటి రోగులకు తమ హస్పిటల్ నందు అతి తక్కువ ధరలకే ఆపరేషన్ చేయనున్నట్లు డాక్టర్ కే.శ్రీధర్ తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో మీనాక్షి కంటి హస్పిటల్ ఆప్తాలమిస్ట్ డాక్టర్ ధనరాజ్, డాక్టర్ జక్కంపూడి లికిత రోగులకు కంటి పరీక్షలు జరిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామంకు చెందిన ప్రముఖులు గెల్లా జగన్‌మోహన్‌రావు, కాసాని నాగేశ్వరరావు, అనంత సత్యనారాయణ, జెర్రిపోతుల అంజనీ, హస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# భూ భారతి చట్టంతో భూసమస్యలు శాశ్వత పరిష్కారం

## -భూసేకరణ ప్రత్యేక ఉపకలెక్టర్ ఎం.రాజేశ్వరి వెల్లడి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్తః**



భూ భారతి చట్టంతో భూసమస్యల శాశ్వతంగా పరిష్కారం అవుతాయని భూసేకరణ ప్రత్యేక ఉపకలెక్టర్, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం.రాజేశ్వరి వెల్లడించారు. భూసమస్యల పరిష్కారానికి ప్రజలు ధరఖాస్తులు చేసుకోవాలని ఆమె చెప్పారు. సోమవారం అప్పలనర్సింహపురం, రాజారాంపేట, కొరట్లగూడెం గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను ఆమె తనిఖీ చేసారు. ఈ సందర్భంగా భూసమస్యలకు సంభందించి ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిష్టర్‌లు, ధరఖాస్తుదారులకు ఇస్తున్న రసీదులు, ఏయే సమస్యలపై ధరఖాస్తులు వస్తున్నాయనే విషయాలను ఆమె పరిశీలించారు. రైతులతో సమస్యలను అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టం పై ప్రజలకు ఆమె అవగాహన కల్పించారు. రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావానికి తావు ఇవ్వకుండా జవాబుదారీతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టంను ప్రభుత్వం చేపట్టిందని ఆమె చెప్పారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా భూ భారతి చట్టం ఉందని ఆమె తెలిపారు. అప్పలనర్సింహపురం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూసమస్యలకు సంభందించి 94 ధరఖాస్తులు, రాజారాంపేట గ్రామానికి సంభందించి 54 ధరఖాస్తులు, కొరట్లగూడెం గ్రామానికి సంభందించి 95 ధరఖాస్తులను ప్రజల నుంచి అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్, ఆరైలు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదన్‌రావు, పలువురు అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫోటో,వీడియోగ్రాఫర్స్ నేతల పరామర్శ

**నేలకొండపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్తః**



అనాసాగరం గ్రామంకు చెందిన ఫోటోగ్రాఫర్ చిర్రా సుబ్బారావు సోమవారం పితృవియోగంకు గురైనారు. చిర్రా సుబ్బారావు తండ్రిగారైన చిర్ర బసవయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే జిల్లా ఫోటో,వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మారగాని వెంకట్, జిల్లా ఉపాధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, నేలకొండపల్లి మండల కమిటి అధ్యక్షుడు గొలుసు ఆంజనేయులు, సంఘం నాయకులు దండా కోటేశ్వరరావు, కందుల కోటయ్య, శ్రీకాంత్, కైలాసపు రేణుకుమార్‌లు మృతుడు చిర్ర బసవయ్య భౌతికకాయంను సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను వారు పరామర్శించి, తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.

# తెలంగాణా నీటి కేటాయింపులపై ఆంధ్రా అభ్యంతరాలు

- సీతారామాలిఫ్ట్ డిపిఆర్ ఆమోదించవద్దని కండిషన్
- గోదావరిపై శాస్త్రీయ అధ్యయనానికి డిమాండ్
- నేటివరకూ ఈ ప్రాజెక్ట్‌కి నీటి కేటాయింపులే లేవట
- మంత్రి ఉత్తమ్ చెప్పిందీ ఇదే
- అందుకు విరుద్ధంగా ప్రత్యేక కార్యదర్శి లేఖలు
- ఆలీ లేదు చూలూ లేదు రూ.కోట్లు ఖర్చయిపోతున్నాయి
- మళ్ళీ వాయిదా పడ్డ సిడబ్ల్యుసి సమావేశం
- ఇందిరాసాగర్ పైపులు ఎటు తరలిపోయాయి



అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఆలీ లేదు చూలూ లేదు గానీ సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్-సీతమ్మసాగర్ బహుళార్ధ సాధక మెగా ప్రాజెక్టులు.. ఇప్పటిదాకా రూ.9వేల కోట్ల పైచిలుకు ప్రజాధనాన్ని నిలువునా మింగేశాయి. ఈరోజు దాకా గోదావరి నదిలో అసలు నీటి కేటాయింపులే జరగలేదనే జీర్ణించుకోలేని కఠోర నిజాలు క్రమేపీ బలపడుతున్నాయి. ఇది చిన్నవిషయం కాదు. "పాడిగేదె కొనడానికి పైసా లేదుగానీ..పలుపు కోసం అప్పడిగాడట వెనుకటికొకడు" అత్యంత ప్రతిష్ఠాత్మక నీటిపారుదల నిర్మాణాల నేపధ్యం కూడా అచ్చం ఇలాటి సామెతలానే ఉంది. ఇదిగో ఆగష్టు అదిగో ఆగష్టు ఇంకేముంది లక్షల ఎకరాలకు సాగునీరందించేస్తామంటూ పాలకులు ఓపక్క పాకులాడుతుంటే.,నదిలోని నీటి మీదే ఇంతదాకా మనకు హక్కులు దక్కలేదంటే వ్యవస్థ ఎక్కడ తప్పటడుగేస్తున్నదో అర్ధంకాదు. ఇవి తప్పటడుగులో లేక కేవలం పర్సంటేజీల తాపత్రయమో, కాలం నిర్ణయిస్తుంది. ఐతే లోగుట్టు కాస్త ఆలస్యంగానైనా బయటపడినప్పుడు, ఈ మెగా ప్రాజెక్ట్‌ల భవిష్యత్తు ప్రశ్నార్ధమకమని తెలిపోతున్నప్పుడు..,సమాజాన్ని వంచిస్తున్నదెవరో ఖచ్చితంగా తేలాల్సిన అంశం. అవినీతి-అక్రమాల సంగతిని ప్రస్తుతానికి పక్కన పెడితే ఇంత భారీ స్థాయిలో చేపట్టిన నిర్మాణాల విషయంలో ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఆషామాషీ విధానాలు మాత్రం క్షమించరానివి. చెంతనే పారుతున్న గోదావరి జలసిరులను సొంతం చేసుకోవడంలోని పాలనాంగాల అసమర్ధ నేపధ్యాన్ని ఒక్కసారి చర్చిద్దాం.

## నీటి కేటాయింపు సాధించామంటున్న ప్రత్యేక కార్యదర్శి

సీతారామాలిఫ్ట్‌తో పాటు సీతమ్మసాగర్ బరేజ్‌కీ అవసరమైన 67.05 టిఎంసిల నీటివాటాని గోదావరి నదినుంచి సాధించి తెచ్చుకున్నామని 2023లోనే నాటి రాష్ట్ర నీటిపారుదలశాఖ ప్రత్యేక కార్యదర్శి ఓ అధికారిక లేఖలో స్పష్టం చేశారు. ఎన్‌జిటి కేసుల క్రమంలో యోగేంద్రపాల్‌సింగ్-సైంటిస్ట్ 'ఇ' 1.ఎ డివిజన్, కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వశాఖ వారికి 26.09.2023 తేదీన రాసిన లెటర్లో పై విషయాన్ని బల్లగుద్ది మరీ వక్కాణించారు. ప్రాజెక్ట్ అప్రైసల్ (సౌత్) డైరెక్టరేట్ సిడబ్ల్యుసి న్యూఢిల్లీ ఫైల్ నెంబర్ : టి-28042/1/2021-పిఎ(ఎస్) డిటిఇ తేదీ:25.11.2022 ప్రకారం 03.04.2023 నాడు కేంద్ర జలవనరుల సంఘం నుంచి ఆ నీటి కేటాయింపు సాధించితెచ్చుకున్నట్లు ప్రకటించారు.

## మంత్రి ఉత్తమ్ చెప్పింది మరోలా ఉందిగా

ప్రస్తుత రాష్ట్ర నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్ స్టేట్‌మెంట్ పై విషయానికి విరుద్ధంగా ఉన్నది. 11.08.2024 తేదీన ఆయన ఏమన్నారో ఒక్కసారి మళ్ళీ గుర్తుచేసుకుందాం. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సీతారామాలిఫ్ట్-సీతమ్మసాగర్ బరేజ్ ల నిర్మాణానికి అవసరమైన అనుమతులన్నీ పొందకుండానే (ఇందులో నీటి కేటాయింపు అంశంకూడా ఉన్నది) ఏకంగా రూ.7వేల కోట్లకు పైగా డబ్బుని ఖర్చుచేసేశారని ఆరోపించారు. దీంతోపాటు ఆయన ఇంకో విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ 67 టిఎంసిల గోదావరి నీటి కేటాయింపుకోసం తాము అందించిన ప్రతిపాదనని కేంద్ర జలవనరుల సంఘం త్వరలో ఆమోదిస్తున్నందని ఆశాభావంతో ఉన్నామన్నారు. అంటే 11.08.2024 తేదీదాకా ఎలొకేషన్స్ లేవని స్వయానా మంత్రే చెప్పారు కదా.,అలాంటప్పుడు 03.04.2023 తేదీనాటికే 67.05 టిఎంసిల నీటి వాటాని పొందేశామని నాటి కార్యదర్శి ఎలా ప్రకటించారు ? ఈరెంటిలో ఏది వాస్తవం ? అంతా గందరగోళం. దీని సందిగ్ధాన్ని సంబంధిత ఉన్నతస్థాయి ఇంజనీరింగ్ అధికారులు తొలగించాలి. కానీ ఎవరొచ్చి సమాధానాలు చెబుతారు ? ఎవ్వరూ రారు. పైగా ఈనెల 4 వ తేదీన టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ కూడా నీటి కేటాయింపులే కాదు అసలు ప్రధాన అనుమతులే లేవని, మేడిగడ్డ వైఫల్య నేపధ్యంలో అన్నీ అనుమానాలేనంటూ మొత్తం ప్రాజెక్ట్ డిజైన్‌ల మీదనే భయాందోళనలు వ్యక్తం చేసిన విషయాన్ని మరోమారు గుర్తుచేసుకోవాలి. జలసంఘం లోని అన్ని డైరెక్టరేట్లూ ఆమోదించి సాంకేతిక సలహా కమిటి(టిఎసి) కి సిఫార్స్ చేయాల్సిన తరుణంలో ఈ అవాంతరం వచ్చి పడింది.

## ఆంధ్రప్రదేశ్ అభ్యంతరాలు

గోదావరి నదిలో సీతారామాలిఫ్ట్ కి అందించాల్సిన నీటివాటాపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేవనెత్తిన తాజా అభ్యంతరాలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రాణహిత-ఇంద్రావతి ఆపై దిగువ గోదావరి నదిలోని నీటిపారుదల సామర్ధ్యాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసిన తర్వాత మాత్రమే తెలంగాణా ప్రాజెక్ట్‌లకు నీటి కేటాయింపు చేయాలని, అంత దాకా సీతమ్మసాగర్-సీతారామాలిఫ్ట్ ల "డిపిఆర్" ఆమోదించరాదని ఆ రాష్ట్రం షరతు విధించింది. ఈమేరకు సిడబ్ల్యుసి-గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(జిఆర్ఎంబి) ల మీద తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తున్నది. నిజానికి ఈ ప్రధాన అంశాలను సమీక్షించేందుకు ఈనెల కేంద్రజల్‌శక్తి కార్యదర్శి వద్ద ఇరురాష్ట్రాల ఇరిగేషన్ ఉన్నతాధికారుల సమావేశం ఉంది. కాగా తెలంగాణా రాష్ట్రం ఆతేదీన తమకు రావడానికి కుదరదని చెప్పడంతో వాయిదా పడింది. తర్వాత ఏం జరుగుతుందో.,నీటి కేటాయింపుల వ్యవహారం ఎప్పుడు కొలిక్కి వస్తుందో తెలియదు.

## ఇందిరాసాగర్ పైపులెటుపోయాయి

ఇదిలా ఉంటే ఇందిరాసాగర్ ఎత్తిపోతల అవసరాలకోసం భూమిలో పాతిన రూ.కోట్ల విలువైన 10అడుగల డయాగల పైపులన్నీ తవ్విపటుకుపోయారు. రాష్ట్రంలోని వివిధ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అవసరాలకోసం తరలించుకుపోతున్నామని నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం వివరించింది. ఐతే ఇందులో కూడా పెద్దఎత్తున అవినీతి జరిగిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశానికి సంబంధించి ప్రభాతవార్త వద్ద కీలక సమాచారం ఉన్నది. రేపటినుంచీ సీరియల్‌గా అందించడం జరుగుతుంది.

# భూ భారతి హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం

## అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం, ఏప్రిల్ 21, ప్రభాత వార్త :

భూ సమస్యల పరిష్కారానికి, భూ హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రవేశ పెట్టిందని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. స్థానిక డిపిఆర్సీ భవనంలో ఖమ్మం అర్బన్ మండలానికి సంబంధించి సోమవారం భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో నగర మేయర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నగర మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భూ హక్కుల రికార్డు సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సవరణ, సాదా బైనామా సమస్యల పరిష్కారం వంటి అవకాశాలు భూ భారతి చట్టంలో ఉన్నాయని, అధికారులు అందించిన ఆర్డర్ పై ఫిర్యాదు ఉంటే అప్పీల్ చేసుకునే వ్యవస్థ ఉందని అన్నారు.గతంలో ధరణి వ్యవస్థలో ఏవైనా సవరణలు చేయాలంటే రెవెన్యూ అధికారులకు అవకాశం లేదని, కలెక్టర్ కు మాత్రమే అధికారం ఉండేదని, భూ భారతి చట్టం ద్వారా ఇప్పుడు ఇరువురు సవరణ



చేయుటకు అవకాశం ఏర్పడిందని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. భూ భారతి చట్టం రూల్స్ ఏప్రిల్ 14, 2025 న తీసుకురావడం జరిగిందని, ప్రస్తుతం ధరణిలో ఉన్న భూ రికార్డులు, భూ భారతి చట్టంలో కొనసాగుతాయని, భూ హక్కులకు సంబంధించి ఫిర్యాదులు ఏవైనా ఉంటే మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.భూ భారతి చట్టం తీసుకొని రావడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చాలా మందితో చర్చించి,



డ్రాఫ్ట్ బిల్లుపై ప్రజల అభిప్రాయాలను తీసుకున్న తర్వాత తుది భూ భారతి చట్టం కార్య రూపం దాల్చిందని అన్నారు. ప్రతి మండలంలో రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, చట్టంపై వచ్చే సందేహాలు, సూచనలు ప్రభుత్వానికి అందిస్తామని అన్నారు. ప్రజల సౌకర్యం కోసం అవసరమైన మార్పులను తీసుకొని వస్తామని అన్నారు. భూ భారతి చట్టం అమలులో వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు ముందస్తుగా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద అమలు చేస్తున్నామని తెలిపారు. మన జిల్లా నేలకొండపల్లి మండలంలో పైలట్ ప్రాజెక్ట్ జరుగుతుందని, ప్రతి గ్రామం లో రెవెన్యూ సదస్సులు



జరుగుతున్నాయని అన్నారు. భూ హక్కుల నిర్వహణ చాలా కీలకమైన అంశమని అన్నారు.భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం కీలక అంశాలు, చట్ట ప్రత్యేకతలు, పొందుపర్చబడిన ప్రయోజనాల గురించి అదనపు కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. చట్టంపై రైతులు అడిగిన సందేహాలను అధికారులు నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కె. వెంకటేశ్వర రావు, కార్పొరేటర్ కమర్తపు మురళి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవి కుమార్, ఆర్ఐ లు వహీద్, సాయి నరేష్, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# చెల్లని చెక్కు కేసులో 6 నెలలు జైలు శిక్ష

ఖమ్మం లీగల్, ప్రభాతవార్త

హైదరాబాద్ పట్టణం కూకట్ పల్లి కికు చెందిన కాజా వాణి (41) కి చెల్లని చెక్కు కేసులో 6 నెలలు జైలు శిక్షతో పాటు నిందితుడు పిర్యాదికి నష్టపరిహారం క్రింద ముప్పై లక్షల రూపాయలు ను చెల్లించాలని ఖమ్మం మధ్యాపాన అబ్కారి ప్రత్యేక కోర్టు న్యాయాధికారి రాళ్ళబండి శాంతి లత సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం జిల్లా బాలపేట గ్రామాని కి చెందిన పిర్యాది వడ్లమూడి నాగేశ్వరావు వద్ద నిందితురాలు తన కుటుంబ అవసరాల నిమిత్తం జూన్ 13, 2014 నాడు 40,00,000/లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని అదే రోజు ప్రాంసరి నోటు వ్రాయించి ఇచ్చినాడు పిర్యాది తన ఋణం తిరిగి చెల్లించమని నిందితుడిని ఒత్తిడి చేయగాజనవరి 20,2016 నాడు ముప్పై లక్షల రూపాయలకు చెక్కు జారి చేసినారు . పిర్యాది తన బ్యాంక్ ఖాతాలో చెక్కు జమ చేయగా నిందితుని ఖాతా మూసివేయిడం అయినది. ఖాతా మూసివేయిడం వల్ల చెక్కు తిరస్కరణ గురి అయినది పిర్యాది తన న్యాయవాది అయిన బత్తుల బసవ పున్నయ్య ద్వారా లీగల్ నోటీస్ జారీ చేసి కోర్టులో ప్రైవేటు కేసు దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయాది కారి నేరం ఋజువు కావడంతో పైవిధంగా శిక్ష విదిస్తు తీర్పు చేప్పారు.



## నర్సరీలో మొక్కల సంరక్షణపై హార్టికల్చర్ అధికారి రాధిక పరిశీలన

ఖమ్మం కార్పొరేషన్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త

నగరపాలక సంస్థ పరిధిలోని నర్సరీని హార్టికల్చర్ అధికారి బెల్లం రాధిక సోమవారం సందర్శించారు. మొక్కల పెంపకం పద్ధతులను పరిశీలించిన ఆమె, వాటి పెరుగుదల, సంరక్షణ పద్ధతులను పరిశీలించి . మొక్కలకు తగిన నీరు అందుతున్నదా లేదా, పోషక పదార్థాలు సకాలంలో అందిస్తున్నారా అనే అంశాలపై ఆమె ప్రత్యేక దృష్టి సారించారు.ఈ సందర్శన సందర్భంగా నర్సరీ వర్కర్లతో చర్చించారు. వారు మొక్కల పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారికి వివరించారు. ముఖ్యంగా వేసవికాలంలో మొక్కలకు నీరు ఇవ్వడంలో తీసుకోవలసిన శ్రద్ధ, పోషక ఎరువుల వినియోగం, సేంద్రియ పద్ధతుల ప్రాధాన్యతల గురించి స్పష్టంగా అవగాహన కలిగించారు.నర్సరీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కాక, ప్రతీ మొక్క ఆరోగ్యంగా ఎదగడం కోసం నిత్య పరిశీలన అవసరమని తెలిపారు. వాతావరణ మార్పులతో వచ్చే ప్రభావాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్శన అనంతరం నర్సరీ అభివృద్ధి కోసం కొన్ని కీలక సూచనలు చేశారు. పర్యావరణ పరిరక్షణలో మొక్కల పాత్రను వివరించడంతో పాటు, ప్రతి ఒక్కరు వాటిని సంరక్షి ంచాలనే బాధ్యత తీసుకోవాలని ఆమె అన్నారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. సోమవారం జిల్లాలోని కొడకండ్ల మండలపరిధిలో గల వ్యవసాయ మార్కెట్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షం కారణంగా ఏమైనా ధాన్యం తడిసిన ఎడల ప్రభుత్వ మద్దతు ధరకే కొనుగోలు చేస్తామన్నారు. ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.అలాగే ధాన్యం తేమశాతాన్ని పర్యవేక్షించి, సంబంధిత ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్‌లను తనిఖీ చేసి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.ఈ క్రమంలో రానున్న రోజుల్లో జిల్లాకు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో రైతులు కళ్లాల్లోని ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈదురు గాలికి ఎగిరిపోకుండా టార్పాలి న్లను పకడ్బందీగా ధాన్యం కుప్పలపై కప్పాలని సూచించారు.అదేవిధంగా ఎక్కువ రోజుల వరకు ధాన్యాన్ని కేంద్రాల్లోనే పెట్టకోకుండా నిర్దిష్ట తేమశాతం రాగానే కొనుగోళ్లు పూర్తిచేసి, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ఆదేశించారు.

## మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులు

**నిబంధనలకు విరుద్ధంగా 673 మంది,, 21మంది మైనర్లమీద కేసులు నమోదు,,**

**న్యాయమూర్తి ఎదుట తల్లిదండ్రులు,,**


**పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు వెల్లడి,,**

క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 21 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా మద్యం సేవించి తనిఖీల్లో 673 మంది, పట్టుబడ్డారని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు వెల్లడించారు , ఈ మేరకు సోమవారం కమీషనరేట్ నుండి విడుదల చేసిన వివరాలు ఇలా ఉన్నాయి, ఈ సందర్భంగా వాహనాలు న డుపుతున్న 21 మంది మైనర్ డ్రైవర్లపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు, కేవలం 20 రోజుల వ్యవదిలో వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి చర్యలకు ఉపక్రమించినట్లు పేర్కొన్నారు, మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల ప్రాణాలు కోల్పోవడం జరుగుతుం దని ప్రాణాలు కోల్పోవడం జరుగుతుం దనీ వివరించారు, చట్టపరమైన చర్యల కోసం పట్టుబడిన మహిళల తల్లిదండ్రులపై కేసును నమోదు చేసి న్యాయస్థానం ఎదుట హాజరు పరచడం జరిగిందని తెలిపారు, న్యాయమూర్తి జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని రాబోవు రోజుల్లో కూడా మైనర్ డ్రైవింగ్ డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు ముమ్మరం చేస్తామని స్పష్టం చేశారు

## 22 లేఔట్లలో 14 లేఔట్లు ఆమోదం

ఖమ్మం కార్పొరేషన్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త



నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లా స్థాయి లేఔట్ కమిటీ ఆధ్వర్యంలో డి ఎల్ సి సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మొత్తం 22 లేఔట్లను పరిశీలించగా, వాటిలో 14 లేఔట్లకు అప్రూవల్ ఇవ్వడం జరిగింది.ఈ సమావేశానికి ఇరిగేషన్, రెవెన్యూ మరియు ఇతర లైన్ డిపార్ట్మెంట్ల అధికారులు హాజరై లేఔట్లకు సంబంధించిన వివరాలను సమీక్షి ంచారు. ప్రతీ లేఔట్ నిబంధనలకు అనుగుణంగా ఉందా లేదా అనే అంశాలపై సమగ్రంగా చర్చించి, అవసరమైన సూచనలు ఇచ్చారు.లేఔట్ ఆమోద ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా, నిబంధనలకు లోబడి సరైన పద్ధతిలో లేఔట్లు అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించబడింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు రెవెన్యూ, ఇరిగేషన్, సుదాధికారులు పాల్గొన్నారు.

# జగద్గురువు పోప్ ఫ్రాన్సిస్ తో ఖమ్మం బిషప్ సగిలి ప్రకాష్ అనుబంధం

ఖమ్మం కల్చరల్ఏప్రిల్ 21 ప్రభాతవార్త

క్యాథలిక్ ల జగద్గురువు పోపు ఫ్రాన్సిస్ తో ఖమ్మం బిషప్ డ్యాక్టర్ సగిలి ప్రకాష్ కు ఆత్మీయ అనుబంధం ఉన్నది. జగద్గురువు పోప్ ఫ్రాన్సిస్ సోమవారం ఉదయం వాటికన్ సిటీలో దివంగతులయ్యారు. గతంలో ఖమ్మం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ రోమ్ నగరంలోని వాటికన్ సిటీకి వెళ్లి పోప్ ఫ్రాన్సిస్ ను కలిసి తమ ఆత్మీయతను చాటారు.పోప్ ఫ్రాన్సిస్ కు ఖమ్మం మేత్రాసనం విశిష్టతను గురించి బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ తెలియజేశారు.తనను ఖమ్మం పీఠానికి బిషప్ గా ఎంపిక చేసినందుకు జగద్గురువు పోప్ ఫ్రాన్సిస్ కు బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ధన్యవాదాలు తెలియజేశారు.పోప్ ఫ్రాన్సిస్ ను శాలువాతో ఘనంగా సత్కరించి, కరుణగిరి పుణ్యక్షేత్రం ఫోటోను బహుకరించడం జరిగింది.ఈ విషయాలన్నింటినీ డ్యాక్టర్ సగిలి ప్రకాష్ సోమవారం తెలియజేశారు. ఈ సందర్భంగా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ పేద వర్గాలు అంటే జగద్గురువు ఫ్రాన్సిస్ కు అమితమైన ప్రేమ, ఆప్యాయతలు ఉన్నాయని తెలియజేశారు. పోప్ ఫ్రాన్సిస్



ఎల్లప్పుడూ సర్వ మానవాళి క్షేమం కోసం తపించారని , కారాగారాలలో ఉన్న ఖైదీల పట్ల కూడా ఆప్యాయతను చాటారని అన్నారు. పిల్లలు, యువత, మహిళల సంక్షేమం పట్ల కృత నిశ్చయంతో తపన పడిన ప్రేమ మూర్తి పోప్ ఫ్రాన్సిస్ అని బిషప్ పేర్కొన్నారు. జగద్గురువు ఫ్రాన్సిస్ మరణం ప్రపంచానికి తీరని లోటు అని ఆయన సంకల్పాన్ని అందరు పటిష్టతతో కార్యరూపం ద్వారా ఆచరించాలని బిషప్ తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జగద్గురువు పోప్ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నామని వివరించారు.